APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 10- 08- 2025 | సంపుటి : 15 | సంచిక : 357 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్





- పరిహారం కోసం రైతుల ఉద్యమం?
- లిఫ్ట్‌కు పట్టిన గ్రహణం వీడేదెపుడో
- ఎన్నికల హామీగా మారిన ప్రాజెక్టు?
- ఉమ్మడి ఏపీలో కొడంగల్ లిఫ్ట్‌కు రూపకల్పన?
- జిల్లాకు చెందిన రేవంత్ సీఎం కావటంతో మళ్లీ ఆశ?
- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సాగు, తాగునీటిని అందించేలా లిఫ్ట్?
- రెండు దశల్లో నీటిని లిఫ్ట్ చేసేలా ప్రాజెక్టు నిర్ణయం?

# కదలికల్లేని కొడంగల్ లిఫ్ట్

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సాగు, తాగు నీరు లేక అత్యంత దుర్భర పరిస్థితిలో ఉన్న ప్రాంతాలు కొడంగల్, నారాయణ పేట, మక్తల్ నియోజకవర్గాలు. ఈ మూడు నియోజకవర్గాల్లో పొలాలు బీళ్ళుగా మారిపోయాయి. సాగునీరు అందించే నేత కోసం ఇక్కడి రైతులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు.

**పార్టీలకు వరంగా ఎన్నికల హామీ?**

ప్రతి ఎన్నికల సమయంలో నేతలకు ఈ కొడంగల్ లిఫ్ట్ ఎన్నికల హామీగా బాగా పనికి వచ్చింది. గద్దెనెక్కిన అనంతరం కొడంగల్ లిఫ్ట్ ఊసే ఎత్తడం మరిచిపోయారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ అధికారంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం హామీలు ఇచ్చిన నేతలు గెలిచిన తరువాత ముఖం చాటేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ ఈ లిఫ్ట్ నిర్మాణంపై కొంచం కదలిక తెచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కానీ గత ఏడాది శంకుస్థాపన చేసినా ప్రస్తుతం పనులు ఎక్కడికక్కడే పడి ఉన్నాయని రైతులు చెబుతున్నారు. ఈ ఎత్తిపోతల పథకం కారణంగా భూములు కోల్పోతున్న రైతులు నష్ట పరిహారం డిమాండ్ చేస్తూ ఉద్యమబాట పట్టారు. అయితే రైతుల డిమాండ్ మేరకు పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం సిదపడకపోవడంతో సమస్య జటిలంగా మారింది. ఫలితంగా లిఫ్ట్ పనులకు ఆటంకం ఏర్పడటంతో అధికారులు సర్వే చేసి చేతులు దులిపేసుకున్నారు.

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కొడంగల్ లిఫ్ట్ కు ఏర్పడిన రూపకల్పన?**

ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీజం పడింది. అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి హయాంలో ఈ లిఫ్ట్ నిర్మాణం కోసం 69 జీవో విడుదల చేశారు. బీమా ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకుని ఈ కొడంగల్ లిఫ్ట్ ద్వారా ఎత్తిపోయాలనేది ప్రభుత్వ ఉద్దేశం. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం, బీఆరెస్ అధికారంలోకి రావడం, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం చకచకా జరిగిపోయాయి. కానీ కొడంగల్ లిఫ్ట్ విషయాన్ని తొక్కిపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అలైన్‌మెంట్ తప్పులతడక, బీమా ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకోవడం కుదరదని అంటూ పాతరేశారు. దాని స్థానంలో పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా ఉద్ధండాపూర్ వద్ద నిర్మిస్తున్న జలాశయం నుంచి నీటిని వాడుకుని కొడంగల్ లిఫ్ట్‌కు అందిస్తామని ప్రకటించారు. ఆచరణ సాధ్యంకాదని నీటి పారులశాఖ అధికారులు తేల్చి చెప్పారు.

**రేవంత్ సీఎం కావటంతో మళ్లీ ఆశ?**

ఆ తర్వాత మళ్లీ కేసీఆర్ తన పదేళ్ల పాలనా కాలంలో ఈ ప్రాజెక్టు ఊసెత్తింది లేదు. ఇక్కడి ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రికి చెప్పేందుకు సాహసం చేయలేకపోయారన్న అభిప్రాయాలు జిల్లా రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. జిల్లాకు చెందిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా

మిగతా 2వ పేజీలో..

# చెల్లెని బంధం



- రాఖీపండుగ సందర్భంతో రాజకీయ విభేదాలు బహిర్గతం?
- రాజకీయ గీత దాటి రాలేకపోతున్న రక్త సంభందాలు?
- రాజకీయాలకు వ్యక్తిగత బంధాలకు పొంతన ఉండని తీరు సహజం!
- ప్రాంతీయపార్టీల్లో కుటుంబాధిపత్యం విబేధాలొస్తే పార్టీలపైన ప్రభావం?
- బాలకృష్ణ, పురందేశ్వరి రక్షాబంధన్ జరుపుకున్నవీడియో వైరల్!
- జగన్, షర్మిల మధ్య తెగిపోయిన కుటుంబ బాంధవ్యాలు.
- కవిత నిర్ణయంతో రాజకీయ గీత చెరిపేయలేని రక్త సంభందం?

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**

రాజకీయాలు వేరు వ్యక్తిగత బంధాలు వేరు బయట రాజకీయంగా తీవ్ర విమర్శలు చేసుకుని ఎదుటపడితే కొట్టుకుంటారేమో? అన్నట్లుగా మీడియా ఎదుట ప్రవర్తించే నేతలు. ఎప్పుడైనా ఎదురు పడితే తమకంటే ఆత్మీయులు, ప్రాణస్నేహితులు ఎవరూలేరన్నట్లుగా వ్యవహరి స్తుంటారు. అలాగే కుటుంబ సభ్యులు వేర్వేరు పార్టీల్లో ఉన్నా తమ వ్యక్తిగత సంబంధాలను మాత్రం వదులుకోరు. కుటుంబాన్ని ఐక్యంగానే ఉంచుకుంటారు. శనివారమే నందమూరి బాలకృష్ణ, దగ్గుపాటి పురందేశ్వరి రక్షాబంధన్ జరుపుతున్నారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌అయింది. బాలకృష్ణ టీడీపీలో ఎమ్మెల్యేగా ఉంటే పురందేశ్వరి బీజేపీలో ఎంపీగా ఉన్నారు. ఐతే కొంత మంది రాజకీయ నేతలు మాత్రం ఈ గీతను చెరిపేసుకున్నారు వ్యక్తిగత జీవితంలో రాజకీయాలను కలిపేసుకుని తమకు వ్యతిరేకిస్తున్న కుటుంబసభ్యులను దూరం చేసుకున్నారు.

**బాలకృష్ణ, పురందేశ్వరి రక్షాబంధన్ ఆహ్లాదకరం**

శనివారం నందమూరి బాలకృష్ణ, పురందేశ్వరి రక్షాబంధన్ జరుపుకొన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. బాలకృష్ణ టీడీపీలో ఎమ్మెల్యేగా ఉంటే పురందేశ్వరి బీజేపీలోఎంపీగా ఉన్నారు. ఐతే కొంత మంది రాజకీయ నేతలు మాత్రం ఈగీతను చెరిపేసుకున్నారు వ్యక్తిగత జీవితంలో రాజకీయాలను కలిపేసుకుని తమకు వ్యతిరేకిస్తున్న

మిగతా 2వ పేజీలో..

## జగన్, షర్మిల మధ్య తెగిన కుటుంబ బాంధవ్యాలు



వైఎస్ జగన్ జైలులో ఉన్నప్పుడు వైఎస్ షర్మిల రెండుతెలుగు రాష్ట్రాల్లో మూడు వేల కిలోమీటర్ల వరకూ పాదయాత్ర చేశారు. అయితే ఆమెకు పార్టీలో ఎలాంటి పదవి ఇవ్వలేదు. అయినప్పటికి ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవి ఇవ్వలేదు. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వలేదు. ఈ విషయంపై షర్మిల

మిగతా 2వ పేజీలో..



## ట్రంప్ సుంకాల పేకమేడ కూలిపోతుంది

- అమెరికా ఆర్థికవేత్త కీలక వ్యాఖ్యలు
- ఓపిక పట్టండి అంటూ భారత్‌కు సలహా

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పేరుతో భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. దానిపై సొంత దేశంలోనే ట్రంప్?కు వ్యతిరేకత ఎదురవుతోంది. పలువురు రాజకీయ నాయకులు, ఆర్థికవేత్తలు ట్రంప్ టారిఫ్ వార్‌ను ఖండిస్తున్నారు. ఇప్పుడు ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకీ కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత్?పై ట్రంప్ సుంకాల అంశంపై మాట్లాడారు. సుంకాలపై ట్రంప్ నిర్ణయాలు పూర్తిగా అర్థరహితమని ఓ జాతీయ మీడియా సంస్థతో స్టీవ్ హాంకీ వ్యాఖ్యానించారు. తనను తాను నాశనం చేసుకునే శత్రువు జోలికి వెళ్లకపోవడమే మంచిదని అప్పట్లో నెపోలియన్ చెప్పారని అన్నారు. ఇప్పుడు ట్రంప్ కూడా ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధాలు చేస్తూ తనను తానే నాశనం చేసుకుంటున్నారని అనిపిస్తోందని స్టీవ్ హాంకీ తెలిపారు. టారిఫ్‌లపై ట్రంప్ విధానాలు చాలా చెత్తగా ఉన్నాయని విమర్శించారు. సుంకాల అంటూ

మిగతా 2వ పేజీలో..

SHE TEAM

## శివాలెత్తిన షీటీమ్స్

2 లో..

- పోకిరీల బెండు తీస్తున్న బృందాలు
- హైదరాబాద్‌లో నిఘా తీవ్రతరం
- జూలైలో 49మంది ఆకతాయిల అరెస్ట్
- 48 పెట్టి కేసుల్లో కౌన్సెలింగ్ నిర్వహణ
- 30 ఫిర్యాదులపై తక్షణ రక్షణ చర్యలు

# ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం సుముఖత!

- సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటు
- రూ.80,000 కోట్ల పెట్టుబడులకు ఆసక్తి
- సీఎం రేవంత్ రెడ్డితో ఎన్టీపీసీ చైర్మన్ భేటీ



**హైదరాబాద్ - నీలగిరివార్త :**

తెలంగాణకు ఇదో శుభకర దినంగా చెప్పాలి. పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించిన జాతీయ శక్తి రంగంలో అగ్రగామి ఎన్టీపీసీ..రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం.. జూబ్లీ హిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. తమ భవిష్యత్ ప్రణాళికలను వివరించింది. రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ. 80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ

మిగతా 2వ పేజీలో..

## ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్స్

- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- జిల్లాల కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్ష
- ఖాళీ స్థలాలను గుర్తించాలని ఆదేశం

సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

2 లో..



# దేశంలో పనికిరాని పార్టీలు!

- 334 రాజకీయ పార్టీల గుర్తింపు రద్దు
- బీహార్ ఓట్ల రివిజన్‌ను సమర్థించుకున్న ఇసి




**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

దేశంలో రాజకీయ పార్టీల జాబితాను కేంద్ర ఎన్నికలసంఘం సవరించింది. గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించింది. నిబంధనల ప్రకారం.. ఈసీ వద్ద నమోదైన రాజకీయ పార్టీలు ఆరేళ్లలో కనీసం ఒక్క ఎన్నికలోనైనా పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ పార్టీలు 2019 నుంచి ఒక్క ఎన్నికలోనూ బరిలోకి దిగకపోవడంతో వాటిపై ఈసీ వేటువేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకుచెందిన 334పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. పేరుకు పార్టీలు పెట్టినప్పటికీ.. వీటికి భౌతికంగా ఎలాంటి కార్యాలయాలు అందుబాటులో లేవని వెల్లడించింది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపుపొందని పార్టీలు ఈసీ వద్ద రిజిస్టర్ అయి ఉన్నాయి. తాజా చర్యతో ఆ సంఖ్య 2,520కి తగ్గింది. ఎన్నికల సంఘం వద్ద ఉన్న డేటా ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా కొనసాగుతున్నాయి. 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలు మనుగడలో ఉన్నాయి. ఇదిలా వుంటే బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు అధికారి పార్టీకి మద్దతుగా ఎన్నికల సంఘం వ్యవహరిస్తోందని 65 లక్షల ఓట్లను తొలగించిందంటూ విపక్ష పార్టీలు ఆరోపించాయి. పార్లమెంట్ వేదికగా ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేపట్టాయి. అంతేకాకుండా ఇటీవల ఢిల్లీ వేదికగా

మిగతా 2వ పేజీలో..

## హైకోర్టు ఆదేశాలకనుగుణంగా

# స్థానిక ఎన్నికలు

**కావాలనే రిజర్వేషన్లపై బీజేపీ రాద్ధాంతం : పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్ -నీలగిరివార్త :**

బీసీల రిజర్వేషన్లపై బీజేపీ పార్టీ కావాలనే రాద్ధాంతం చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టంచేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో

మిగతా 2వ పేజీలో..



## తెలంగాణ సీఎంగా బీసీ వ్యక్తి

- రేవంత్‌తో మంచి అనుబంధం ఉంది
- విభేధాలు అనేవి తప్పుడు వార్తలు
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

2 లో..

# ఒట్టేస్తావా చెప్పు..

- ట్యాపింగ్ చేయించలేదని ప్రమాణం చేస్తావా అని సవాల్
- ఆలయాలు, చర్చికి, మసీదుకు ఎక్కడికైనా వెళదామా
- కేటీఆర్‌కు బండి సంజయ్ ఆహ్వానం



**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ లీగల్ నోటీసులు ఇవ్వడంపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. నేను ఏం తప్పు చేప్పిన? సాక్షాత్తు మీ చెల్లెలు కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు కదా? ఆమెకు లీగల్ నోటీసులిస్తారా? రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పారు కదా? ఆ విషయం కోర్టు ముందుంది. ఆయనకు నోటీసులిస్తావా? అసలు నోటీసులు ఇవ్వాలనుకుంటే కేసీఆర్, ఆయన కొడుకు ఎప్పటికీ జైల్లోనే ఉంటారని అన్నారు. వాళ్లు తిట్టని తిట్లు లేవు. మాట్లాడని బూతుల్లేవు. చేయని తప్పులు లేవు. జరపని అవినీతి లేదు... నోటీసులిస్తే.. ఏం చేయాలో తనకు తెలుసని బండి సంజయ్ అన్నారు. ఒక రాజకీయ నాయకుడివై ఉండి నేరుగా ఎదుర్కొనే దమ్ములేక చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులతో బెదిరించాలనుకోవడం అంతకంటే మూర్ఖత్వం లేదని విమర్శించారు. ఆ నోటీసులకు భయపడే వ్యక్తిత్వం నాది. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లో రాలేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి జైలుకు పోయి వచ్చినోడినని గుర్తు చేశారు. ఏ గుడికి అంటే ఆ గుడికి

మిగతా 2వ పేజీలో..

# శివాలెత్తుతున్న షీటీమ్స్

- పోకిరీల బెండు తీస్తున్న బృందాలు
- హైదరాబాద్‌లో నిఘా తీవ్రతరం
- జూలైలో 49మంది ఆకతాయిల అరెస్ట్
- 48 పెట్టి కేసుల్లో కౌన్సెలింగ్ నిర్వహణ
- 30 ఫిర్యాదులపై తక్షణ రక్షణ చర్యలు




**హైదరాబాద్ -నీలగిరివార్త** : ఆడాళ్ల జోలికి వస్తే తోలు తీస్తామంటున్నారు హైదరాబాద్ షీ టీమ్స్. నిత్యం పబ్లిక్ ప్లేసుల్లో మారు వేషాల్లో గస్తీ కాస్తూ ఆకతాయిలను అదుపులోకి తీసుకుంటున్నారు. తాజాగా మహిళలను పబ్లిక్ ప్రదేశాల్లో వేధించిన 33 మందిని సైబరాబాద్ షీ టీమ్స్ అరెస్ట్ చేశాయి. ఆగస్టు 3 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్‌లో ఈ అరెస్టులు జరిగాయి. వివిధ సోర్సుల ద్వారా మహిళల నుంచి వచ్చిన 25 ఫిర్యాదులకు షీ టీమ్స్ తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాయి. అంతే కాకుండా, కాపురంలో విబేధాలతో సతమతం అవుతున్న 21 జంటలకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లలో కూర్చోబెట్టి మాట్లాడి, సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేశారు. జూలై నెలలో మాత్రమే షీ టీమ్స్ 49మందిని అరెస్ట్ చేశారు. 48 పెట్టి కేసులు నమోదు చేసి, అందరికీ కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళా బాధితుల నుంచి 30 ఫిర్యాదులు అందుకుని.. వాటిపై తక్షణ చర్యలు చేపట్టారు. మహిళలు, బాలికల భద్రత కోసం 64 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబరాబాద్ ఉమెన్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్‌లో 5 కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఏర్పాటు చేశారు. సైబరాబాద్ షీ టీమ్స్ 24 గంటలూ అప్రమత్తంగా ఉంటూ.. మహిళల భద్రత కోసం కట్టుబడి ఉన్నాయని అధికారులు వివరించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా మహిళలు నిరభ్యంతరంగా షీ టీమ్స్‌ను సంప్రదించాలని.. కోరితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# తెలంగాణ సీఎంగా బీసీ వ్యక్తి

- రేవంత్‌తో మంచి అనుబంధం ఉంది
- విభేధాలు అనేవి తప్పుడు వార్తలు
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్- నీలగిరివార్త** : సీఎం రేవంత్‌రెడ్డితో తనకు విభేదాలు ఉన్నాయని సోషల్ మీడియాలో కొందరు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఆ ప్రచారంలో నిజంలేదని... అవన్నీ తప్పుడు వార్తలని చెప్పారు. రేవంత్‌కు, తనకు మధ్య మంచి అనుబంధం ఉందని తెలిపారు. తమ మధ్య ఉన్న సత్సంబంధాల వల్లే బీసీ రిజర్వేషన్లపై పోరాటం చేయగలిగామని చెప్పారు. బీజేపీ నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్ మౌనం బీసీలకు అన్యాయం చేస్తుందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

# జగన్, షర్మిల మధ్య తెగిన కుటుంబ బాంధవ్యాలు

మొదటిపేజీ తరువాయి..

కుటుంబంలో ఎప్పుడైనా ప్రశ్నించారో?లేదో తెలియదు కానీ తెలంగాణలో పార్టీ పెట్టుకున్నారు.జగన్ అన్నకు ఇబ్బంది లేకుండా తెలంగాణలో పార్టీ పెట్టుకున్నారు.అయితే జగన్‌తో ఆస్తుల వివాదం రావడంతో ఏపీలోరాజకీయాలు ప్రారంభించారు. తనపైనే రాజకీయాలు చేస్తుందా? అన్న కోపంతో జగన్ ఆమెతో మాట్లాడటం మానేశారు. ఎంతగా అంటే చివరికి షర్మిల కుమారుడు అంటే మేనల్లుడు పెళ్లికి కూడా జగన్ వెళ్లలేదు. ఎప్పుడైనాఇంటికి పిలిచి కొత్తబట్టలు పెట్టడంసంప్రదాయాల్ని కూడా పాటించ లేదు. ఇద్దరిమధ్య ముఖాలు కూడా చూసుకోనంత దూరం పెరిగింది. గతంలో రాఖీ పండుగ వద్ద అన్నా, చెల్లెళ్ల మధ్య అనుబంధాన్ని వైసీపీకి చెందిన నేతలు, మీడియా హైలెట్ చేసేది. ఇప్పుడు షర్మిల ప్రస్తావన కూడా రావడం లేదు. రాజకీయం పూర్తిగా వ్యక్తిగతంగా తీసుకోవడం వల్ల వారి మధ్య దూరం పెరిగింది.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

## ఆర్టీసీలో నోటిఫికేషన్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ 2025-26 విద్యా సంవత్సరాకి సంబంధించి ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలచేసింది. ఈ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులు టీజీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. హైదరాబాద్ శివారులోని హకీంపేట్‌లో ఐటీఐ కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎనిమిది, పదో తరగతి విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కాలేజీలో మోటార్ వెహికల్ మెకానిక్, మెకానిక్ డీజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో కోర్సులు అందిస్తున్నట్లు తన ప్రకటనలో పేర్కొంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆగస్టు 28వ తేదీలోగా అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించింది. ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులు మరింత సమాచారం కోసం 9100664452, 6302649844, 040-69400000 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ సూచనలు చేసింది. మెకానిక్ డీజిల్, వెల్డర్ కోర్సులు ఏడాది వ్యవధిలో పూర్తయ్యే కోర్సులు.

# ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్

- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- జిల్లాల కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్ష
- ఖాళీ స్థలాలను గుర్తించాలని ఆదేశం



**హైదరాబాద్ -నీలగిరివార్త** : సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గ్రామ పంచాయతీల నుంచి సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం నాడు ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని చెప్పారు. కలెక్టరేట్లలో ఏమైనా మంచి డిజైన్లు ఉంటే కనుక వాటిని హైదరాబాద్ కు పంపాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు ఆయన సూచించారు. గ్రామపంచాయతీ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామన్నారు. వాటి ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపించారు. అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆఫీసుకి పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై తెలంగాణ ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు సూచించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసింది. ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని కలెక్టర్లకు భట్టి విక్రమార్క వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించాం. ఈ ఆగస్టు నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలోప్రభుత్వం ఉంది. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కనుక కలెక్టర్లు దీనిపై సత్వరం స్పందించి వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఏమైనా సందేహాలు ఉంటే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలు, ని సంప్రదించాలని' కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# కదలికల్లేని కొడంగల్ లిఫ్ట్

మొదటిపేజీ తరువాయి..

ఉండటంతో ఈ ప్రాజెక్టుకు మళ్లీ రెక్కలొస్తాయని అంతా ఆశపడ్డారు. ఈ లిఫ్టు కూడా ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ పరిధిలోనే ఉన్నది.రేవంత్‌రెడ్డి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి నిధులు కేటాయించారు పలు గ్రామాల్లో ఇంకా నష్టపరిహారాలు అందకపోవడంతోపనులుముందుకు సాగడం లేదు.

### సాగు,తాగునీటినిఅందించేలా లిఫ్ట్?

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేట, కొడంగల్, మక్తల్ నియోజకవర్గాల్లోని 1.05 లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు నారాయణపేట జిల్లా తాగునీటి అవసరాలు తీర్చడానికి రెండు దశల్లో ఈ ఎత్తిపోతల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది ముందుగా ఈ పథకంకింద చెరువుల నిల్వ సామర్థ్యాన్ని 0.9 టీఎంసీలతో ప్రతిపాదించగా తాజాగా నాలుగు టీఎంసీలకు పెంచారు.భీమా ప్రాజెక్టు నుంచి వచ్చే నీటిని భూత్పూర్ జలాశయానికి తరలిస్తారు. ఇక్కడి నుంచి కనుకుర్తి వరకు మూడు చోట నీటిని లిఫ్ట్ చేసేలా మొత్తం రెండు దశల్లో ప్రాజెక్టు చేపట్టేందుకు నిర్ణయించారు. ఒకటో ప్యాకేజీని తొలి దశలో భూత్పూర్ జలాశయం నుంచి ఉట్కూరు చెరువు, రెండో ప్యాకేజీలో జయమ్మ చెరువుకు, అక్కడి నుంచి కానుకుర్తి గ్రామ చెరువు దాకా నీటిని పంపింగ్ చేయాలన్నదే ముఖ్య ఉద్దేశం. ఈ క్రమంలో ఉట్కూరు, జయమ్మ, కానుకుర్తి చెరువుల ఆధునీకరణ, నీటి నిల్వ పెంచడానికి వీలుగా ఈ మొదటి దశ పనులకు రూ.2945 కోట్లు ఖర్చు చేయనున్నారు. రెండో దశలో జాజాపూర్, దౌలతాబాద్, బొమ్మరాస్ పేట, లక్ష్మీపూర్, ఎర్లపల్లి, హుస్నాబాద్, కొడంగల్ ప్రాంత చెరువుల సామర్థ్యాన్ని పెంచుతారు. గ్రావిటీ కాల్వలు, ఆయకట్టుకు నీటిని అందించే డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇందుకు రూ.1404.50 కోట్లు అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ చెరువుల ద్వారా ఈ మూడు నియోజకవర్గం లోని 1.05 లక్షల ఎకరాల పంట పొలాలకు సాగునీరు, అలాగే 0.38 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసి నారాయణపేట జిల్లాలోని పలు గ్రామాలకు తాగునీటిని అందించాల్సి ఉన్నది. రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన భూత్పూర్ జలాశయం నుంచి నీటిని తరలించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ పథకానికి 2024-25 బడ్జెట్‌లో రూ.610 కోట్లు కేటాయించారు. ఇదివ రకే ఈ లిఫ్ట్ నిర్మాణం పనుల కోసం లైడార్ సర్వే పూర్తి అయింది. పరిహారంకోసంరైతులఉద్యమం.

### లిఫ్ట్ కు పట్టినగ్రహణం వీడెదెపుడో?

కొడంగల్ లిఫ్ట్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం విషయంలో ప్రభుత్వం క్లారిటీ ఇవ్వలేదు. ఎకరాకు రూ.14 లక్షలు ఇస్తామని ముందుగా ప్రకటించింది. ఇది చాలా తక్కువ అంటూ రైతులు ఆందోళన బాట పట్టారు. ఈ ఏడాది సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట నియోజకవర్గంలో పర్యటనకు వచ్చిన సమయంలో రైతుల ఆందోళనపై స్పందించారు. ఎకరాకు రూ. 20 లక్షలు ఇస్తామని, రైతులను కడుపులో పెట్టుకుని చూసే బాధ్యత తనదని చెప్పారు. అయితే ఎకరాకు రూ.40 లక్షలు ఇస్తేనే భూములు ఇస్తామని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై సర్కార్ నుంచి ఇప్పటి వరకూ స్పందనలేదు. దీంతో లిఫ్ట్ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇన్నేళ్లు లిఫ్ట్ పట్టిన గ్రహణం ఎప్పుడు వీడుతుందో? అని ఈ మూడు నియోజకవర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ మూడు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. కొడంగల్ నుంచి ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డి ఉండగా, తాజాగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కింది. మరో కీలక ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి నారాయణపేట నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# ఒట్టేస్తావా చెప్పు..

మొదటిపేజీ తరువాయి..

నా కుటుంబంతో సహా వస్తా... నువ్వు కూడా నీ భార్యా, పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వస్తావా? వచ్చి ఫోన్ ట్యాపింగ్ తో నాకు సంబంధం లేదు? అని ప్రమాణం చేయిస్తావా?... నువ్వు ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు నేను, నా కుటుంబ సభ్యులంతా ప్రమాణం చేస్తాం. నీకు ఆలయంపై నమ్మకం లేదంటే మసీదు, చర్చికైనా వెళదాం. ప్రమాణానికి సిద్ధమా? నా సవాల్ కు స్పందించాలని కోరుతున్నానన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలి. ఎందుకంటే ఆనాడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుసహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు. అయినా మీరు ఇంకా ఎట్లా బీఆర్ఎస్ లో ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు.ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించాలనే విషయంలో మాకు స్పష్టత ఉంది. ఎందుకంటే సిట్ పరిమితి చాలా తక్కువ. ఎందుకంటే మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ ప్రముఖుల, సినీ తారల, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు. ఆ డబ్బుల లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే.. ఈడీ మాత్రమే విచారణ చేస్తేనే అది సాధ్యమవుతుంది. అట్లాగే టెలికం రెగ్యులేటరీ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించింది. ఇది పూర్తిగా కేంద్ర పరిధిలోని అంశం... ఎస్ఐబీ చీఫ్ గా ప్రభాకర్ రావును నియమించడం కేంద్ర హోంశాఖ నిబంధనలకు విరుద్ధం. ఎందుకంటే ఎస్ఐబీ చీఫ్ గా నియమితులైన వ్యక్తి ఐజీ స్థాయి అధికారి అయి ఉండాలి. కానీ ప్రభాకర్ రావు అప్పటికే రిటైర్డ్ అయ్యారని గుర్తు చేశారు. ప్రభాకర్ రావు ఐజీగా కొనసాగుతున్నారని కేంద్ర హోంశాఖ ఫోన్ ట్యాపింగ్ విషయంలో కల్వకుంట్ల కవితకు కూడా నోటీసులిచ్చి విచారణ జరపాలని కోరుతున్నానన్నారు.

# దేశంలో పనికిరాని పార్టీలు!

మొదటిపేజీ తరువాయి..

రాహుల్‌గాంధీ ప్రత్యేక విందు ఏర్పాటు చేసి ఓట్ల కుట్రపై ప్రజెంటేషన్స్ ఇచ్చారు. తాజాగా ఇదే అంశంపై ఎన్నికల సంఘం స్పందించింది. బీహార్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై రాజకీయ పార్టీలు ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదులు గానీ అభ్యంతరాలు సమర్పించలేదని వెల్లడించింది. ఓటర్ల జాబితా ప్రకటించిన దగ్గర ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదని పేర్కొంది. జూలై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. బీహార్‌లో జరుగుతున్న ఓట్ల ప్రత్యేక సర్వేపైనే సభలో ఆందోళనలు జరుగుతున్నాయి.

# చెల్లెని బంధం!

మొదటిపేజీ తరువాయి..

కుటుంబ సభ్యులను దూరం చేసుకున్నారు.

### కవిత, కేటీఆర్ మధ్య పెరిగిన దూరం?

తెలంగాణలో మరో కీలకమైన పార్టీ అయిన బీఆర్ఎస్ వారసులు అయిన కేటీఆర్, కవిత మధ్య కూడా ఇటీవలి కాలంలో పొసగడం లేదు. వ్యక్తిగత సంబంధాలు బాగుండాలి. కానీ రాజకీయంగా కవిత తీసుకున్న నిర్ణయంతో కేటీఆర్ కవిత విషయంలో అంత సానుకూలంగా లేరు. ఇటీవల కేటీఆర్ పుట్టిన రోజు నాడు కవిత సోషల్ మీడియాలో హ్యాపీ బర్త్ డే కేటీఆర్ అన్నా! అని ఆప్యాయంగా ట్వీట్ పెట్టారు. కానీ కేటీఆర్ నుంచి రిప్లయ్ లేదు. కానీ కవిత కుటుంబ పరంగా మాట్లాడాల్సి వచ్చినప్పుడు ఎప్పుడూ వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. కానీ రాజకీయంగా మాత్రం వ్యతిరేకిస్తున్నారు. అందుకే కేటీఆర్ దూరం పెట్టారు. రాఖీ పండుగ రోజు కవిత వచ్చి రాఖీ కడతారేమో? అన్న ఉద్దేశంతో హైదరాబాద్ నుంచి వెళ్లిపోయారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇక్కడ కూడా వ్యక్తిగత , కుటుంబ అంశాలకు రాజకీయాన్ని కలుపుకోవడం తో గ్యాప్ వచ్చేసింది.

### ప్రాంతీయ పార్టీల్లో కుటుంబాధిపత్యం ప్రభావం?

ప్రాంతీయ పార్టీల్లో కుటుంబాల ఆధిపత్యం ఉంటుంది. ఆ కుటుంబాల్లో విబేధాలు వస్తే పార్టీలపైనే ప్రభావం పడుతుంది. ఇప్పుడు బీఆర్ఎస్, వైసీపీల మధ్య అదే సారూప్యత కనిపిస్తోంది. ఆ పార్టీలో ఇద్దరు కీలక నేతలు చెల్లెళ్లను దూరం పెట్టడం వల్ల గందరగోళం పరిస్థితులు ఏర్పడ్డాయి. వైసీపీ అధినేతకు పోటీగా షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలి బాధ్యతలు తీసుకున్నారు. కవిత కూడా రేపోమాపో సొంత పార్టీ పెట్టుకోబోతున్నారు. అప్పుడు మరింతగా వారి మధ్య దూరం పెరిగే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ట్రంప్ సుంకాల పేకమేడ కూలిపోతుంది

మొదటిపేజీ తరువాయి..

ట్రంప్ కడుతున్న పేక మేడ త్వరలోనే కూలిపోతుందని ఆయన దుయ్యబట్టారు. అప్పటివరకు భారత్, ట్రంప్ జోలికి వెళ్లకపోవడమే మంచిదని సూచించారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కొంతకాలం ఓపిక పట్టి ఎదురుచూడాలని తెలిపారు. అమెరికన్ల వినిమయ ఖర్చులు పెరిగితే ద్రవ్యలోటు ఎక్కువవుతుందని అంచనా వేశారు. దీనివల్ల అమెరికా ఆర్థికవ్యవస్థకే నష్టం చేకూరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే భారత్‌పై ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంలో తొలుత 25 శాతం టారిఫ్స్ విధించారు. అవి ఇటీవల అమల్లోకి కూడా వచ్చాయి. అంతకు ముందు రోజే సుంకాలను మరో 25 శాతం పెంచారు. దీంతో 50 శాతానికి చేరాయి. రెండో పెంచిన సుంకాలు మరికొద్ది రోజుల్లో అమల్లోకి రానున్నాయి. ఇవి కాకుండా భవిష్యత్తులో మరింతగా విధిస్తామని తెలిపారు. సుంకాల విషయం తేలేవరకు న్యూఢిల్లీతో వాణిజ్య చర్చలు కూడా జరపబోమని తేల్చిచెప్పారు. దీంతో రెండు దేశాల మధ్య విబేధాలు వచ్చాయి. ట్రంప్ సుంకాలను భారత్ తీవ్రంగా ఖండించింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఎవరికీ తలవంచమని తేల్చి చెప్పింది. “భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల నిర్ణయం పూర్తిగా అర్థరహితం ఎక్కడో విషయం ఏంటంటే.. “తనను తాను నాశనం చేసుకునే శత్రువు జోలికి వెళ్ళకపోవడం మంచిదే”ననేది నెపోలియన్ చెప్పిన మాట. ఇప్పుడు ట్రంప్ తో ప్రపంచ దేశాలకు ఇదే వర్తిస్తుంది. ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధం చేస్తున్న ట్రంప్ తనని తానే నాశనం చేసుకుని సమయం వస్తుందని అనిపిస్తుంది. భారతదేశ విషయానికి వస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కొంతకాలం ఓపికతో ఉంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ను కదిలించకపోవడం మంచిది. ఎందుకంటే ట్రంప్ కట్టే టారిఫ్ పేక మేడ త్వరలోనే కుప్పకూలుతుంది” అని ప్రొఫెసర్ అభిప్రాయపడ్డారు.

# హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్టీపీసీ ప్రతిపాదనకు సుముఖత!

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్.. నీటి మీద తేలి యాడే సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతో ఉపాధి అవకాశాల సృష్టించడం.. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

**తెలంగాణ ఉమ్మడి జిల్లాలు**


# విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు రాఖీ కట్టిన హోం మంత్రి అనిత

**విశాఖపట్నం నీలగిరి వార్త ప్రతినిధి**

రక్షాబంధన్ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు హోంమంత్రి అనిత రాఖీ కట్టి సోదర భావాన్ని వ్యక్తం చేశారు. విశాఖ ఎంవీపీ కాలనీ నుంచి ఉషోదయ జంక్షన్ వరకు ఆటోలో ప్రయాణించిన హోంమంత్రి ఆటో డ్రైవర్ గిరీశ్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ కొర్లయ్యను పరామర్శించి, రాఖీ కట్టారు.అనారోగ్యంతో ఇబ్బంది పడుతూనే అంకితభావంతో విధులు నిర్వహిస్తుండడంపై అభినందించారు. ఆయనకు ధైర్యం చెప్పారు. కానిస్టేబుల్ పూర్తి సాయం అందిస్తామని హోంమంత్రి అనిత అన్నారు.

**రాఖీ పౌర్ణమి సందర్భంగా విశాఖ జైలుకు హోం మంత్రి అనిత సందర్శన**

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం విశాఖపట్నంలోని కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె జైల్లోని యువ ఖైదీలకు రాఖీలు కట్టారు. మంత్రి అనిత మొత్తం 30 మంది ఖైదీలకు స్వయంగా రాఖీలు కట్టి,వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంజాయి రవాణాలో నిందితులుగా ఉన్న ఖైదీలకు అవగాహన కల్పించారు. తెలిసి తెలియని వయస్సులో ఈజీమనీ కోసం తీసుకునే నిర్ణయాలు జీవితాన్ని నాశనం చేస్తాయని చెప్పారు.
మంచి%-%చెడులను యువత తెలుసుకోవాలన్నారు. మీకు బంగారు భవిష్యత్తు ఉందని,దాన్ని నాశనం చేసుకోకండి,అని మంత్రి అనిత అన్నారు. బ్రతకడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఖైదీల జీవితాల్లో మార్పు రావాలన్నారు. వచ్చే సంవత్సరం రాఖీ పండుగను మీ ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో జరుపుకునే స్థితికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా జైళ్లశాఖ అధికారులకు కూడా రాఖీలు కట్టి సోదరీ స్నేహాన్ని పంచుకున్నారు. గంజాయిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని ఆమె స్పష్టం చేశారు.



# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

**అవకాశాలు కల్పిస్తే అధ్భుతాలు సృష్టిస్తారు**

**ఆదివాసీలంటే గుర్తొచ్చేది సహజ నైపుణ్యం, సామర్థ్యం**

**అదనంగా లక్ష ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్**

**టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి**

**గ్రామీణ ఆవాస్ యోజన కింద ఆదివాసీలకు 54 వేల ఇళ్లు నిర్మిస్తాం**

**రూ.482 కోట్లతో 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు**

**రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు**

**అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

ఆదివాసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గిరి పుత్రుల్లో మరింత చైతన్యం తీసుకురాగలిగితే అభివృద్ధికి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టగా దాన్ని తాను కొనసాగిస్తున్నానని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తాము జీవో నెంబర్ 3 తీసుకొస్తే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆ జీవోలు రద్దయ్యాయని, రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామన్నారు. అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగిలో శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వంజంగిలో వనదేవత మోదకొండమ్మ ఆలయాన్ని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ వేడుకలను తిలకించారు. ఆదివాసీ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. టూరిజం అభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టుల వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**గిరిపుత్రుల మధ్య ఉండటం సంతోషాన్నిస్తోంది**

‘ఈ రోజు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం%ొ% అన్నా చెల్లెళ్ల అనుబంధం చాటే రాఖీ పండుగ. ఇలాంటి పవిత్రమైన రోజున పాడేరులో ఇలా గిరిపుత్రులు మధ్యలో ఉండటం నాకు సంతోషాన్నిస్తోంది. పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నాను. గతంలో పాడేరు రావాలనుకున్నా వాతావరణం అనుకూలించక రాలేకపోయాను. ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అద్భుతం. ఇక్కడికి వస్తున్న సమయంలో కొండలు, పచ్చటి వాతావరణం చూశాను. మళ్లీ జన్మ ఉంటే ఇక్కడ పుట్టాలని ఉంది. విత్తన పండుగలు, సంక్రాంతి వరకూ ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు... దాన్ని నేను కొనసాగిస్తున్నాను’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.




**ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్**

‘గిరిజనుల సంక్షేమంతో పాటు ఆ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఐఎఎస్ అధికారులను ప్రాజెక్ట్ ఆఫీసర్లుగా నియమించి ఐటీడీఏలను బలోపేతం చేశాం. రాష్ట్రంలో ఎస్టీలు 28.32 లక్షలు కాగా అందులో సుమారు 8.41 లక్షలు గిరిజన కుటుంబాలు ఉన్నాయి. 3,77,051 మంది గిరిజనులకు ప్రతినెలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నాం. పక్క రాష్ట్రాలు చత్తీస్గఢ్, ఒడిశాలో ఎంత పెన్షన్ ఇస్తున్నారో ఒకసారి గమనించండి. గిరిజనులకు పింఛన్ల కోసమే ఏడాదికి రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తున్నాం... ఇదీ గిరిజనుల సంక్షేమంపై మా చిత్తశుద్ధి. 4.82 లక్షల గిరిజనుల గృహాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడతాం’ అని సీఎం హామీ ఇచ్చారు.

**మట్టిలో మాణిక్యాలు గిరి పుత్రులు**

‘మన గిరిజన బిడ్డలు మట్టిలో మాణిక్యాలు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని నమ్మాను. తల్లికి వందనం పథకం ద్వారా 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 4,86,803 మంది గిరిజన విద్యార్థులకు రూ.642 కోట్లు తల్లుల ఖాతాలో వేశాం. ఏజెన్సీ పరిధిలోని స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న 1,76,796 మంది గిరిజన విద్యార్థులు కోసం ఏడాదికి రూ.1,337 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గిరిజన యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, హస్తకళల తయారీ, ఈ-కామర్స్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. నిన్ననే విద్యాశాఖ మంత్రి 373 నూతన భవనాల నిర్మాణానికి రూ.45 కోట్లు విడుదల చేశారు’ అని సీఎం చంద్రబాబు వివరించారు.

**గిరిజన ప్రాంతాల్లో మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రులు**

‘ఆదివాసీల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. గిరిజన గ్రామాల్లో వైద్యానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. 1,487 మంది సికిల్ సెల్ రోగులకు నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తున్నాం. గర్భిణీలకు పోషకాహార ప్యాకేజీలు, రవాణా సదుపాయం అందిస్తున్నాం. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్ బలోపేతం చేశాం. 35 కొత్త భవనాలు నిర్మాణంలో ఉండగా 15 మరమ్మతులు చేస్తున్నాం. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం’ అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**అరకు కాఫీ అంటే ఒక బ్రాండ్**

‘అరకు కాఫీ ప్రపంచవ్యాప్తం కావాలి. అరకు కాఫీ నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ప్యారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశాం. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు అవుతోంది. దీనిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. మరో లక్ష ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు పెంచాలని ప్రయత్నం చేస్తున్నాం. అలాగే 1.80 లక్షల ఎకరాల్లో చెర్రీ సాగు చేసి 90,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు. మన గిరిజన రైతన్నలు మామిడి, సపోటా, జీడిపప్పు, పనస, నేరేడు, నిమ్మ, సీతాఫలమే కాదు కుంకుమవంటి పంటలు సాగుచేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఏజెన్సీ అంటే గంజాయి ప్రాంతమని చెడుగా భావించేవారు. గత ప్రభుత్వం స్వచ్ఛమైన ఏజెన్సీలను కలుషితం చేసింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడటంలేదు’ అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రోడ్ల నిర్మాణంతో గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం**

‘ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు నిర్మించి గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం. నేషనల్ హైవే సంస్థ ఆధ్వర్యంలో ఏడాదిలో రూ.200 కోట్లతో 203 గిరిజన గ్రామాలకు 269 కి.మీ. మేర బీటీ రోడ్లు వేశాం. ప్రస్తుతం గిరిజన జిల్లాల మీదుగా 515 కి.మీ. పొడవున రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. వీటిలో పాడేరు%-%గొండిగూడ, కొయ్యూరు%-%చాప్రతిపాలెం, చింతపల్లి, రంపచోడవరం %-%కొయ్యూరు ఎన్ హెచ్ %-%516ఈ విస్తరణ పనులు, రాయపూర్%-%విశాఖపట్నం సెక్షన్ ఎన్ హెచ్%-%130 సీ డి భద్రాచలం%-%కుంట ఎన్ హెచ్ %-%30 సెక్షన్, లంబసింగి%-%పాడేరు, చింతూరు%-%మోటు సెక్షన్లు, పాడేరు బైపాస్, కొత్త ఫ్లై ఓవర్లు ఉన్నాయి’ అని సీఎం తెలిపారు.

**విజయవాడ, తిరుపతి, విశాఖలో స్టడీ సర్కిళ్లు**

‘పోటీ పరీక్షలకు ఎస్టీ విద్యార్థులను సిద్ధం చేయడానికి రూ.4.5 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.150 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు వసతి గృహాలుగా మార్చుతున్నాం. రూ.64 కోట్ల వ్యయంతో ఐటీడీ పాడేరులో 418 పాఠశాల భవనాల నిర్మాణాలు చేపట్టాం. పాడేరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు ఆస్పత్రి నిర్మాణం చేపట్టాం. ఐటీడీఏ రంపచోడవరంలోని వై రామవరం మండలాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం 2 మండలాలుగా విభజించాలని నిర్ణయం తీసుకున్నాం. వీటితో పాటు రూ.50 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్‌పురం, శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నాం. త్వరలోనే వీటిని పూర్తి చేసి గిరిజనులకు అందుబాటులోకి తెస్తాం.’ అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



**ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ హామీల అమలు**

‘ఆర్థిక సమస్యలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. మా గిరిజన ఆడబిడ్డలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఏజెన్సీలో 7 క్యాంటీన్ల ద్వారా భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ నెలాఖరున మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియమాకం భర్తీచేస్తాం. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఈ పెట్టుబడుల ద్వారా 9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఆదాయం వచ్చేలా చేస్తాం’ అని ముఖ్యమంత్రి అన్నారు.

**గిరిజన యూనివర్సిటీని పూర్తి చేస్తాం**

1483 గిరిజన హ్యాబిటేషన్లకు రూ.2,850 కోట్ల వ్యయంతో గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి ఊరికి రోడ్డు వేస్తాం. రూ.1938 కోట్ల వ్యయంతో ఐటీడీఏలో గిరిజనుల ఆదాయం పెంచే మార్గాలు చూపిస్తాం. రూ.8575 కోట్లో వ్యయంతో 515 కిలోమీటర్ల రహదారులు పూర్తి చేస్తాం. రూ.19,411 కోట్లతో 472 కిలోమీటర్లు అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు వేస్తాం. ఎకో టూరిజం కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తాం. విజయనగరం జిల్లా కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ పనులు జరుగుతున్నాయి. విజయనగరం జిల్లాలో 519 ఎకరాల్లో ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం త్వరిగతగతిన పూర్తిచేస్తాం.’ అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

**టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి**

అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తయారుచేస్తాం. రాబోయే రోజుల్లో స్థానికంగా 1000 వరకూ హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకునేలా ఆర్థిక సాయం చేస్తాం. పాడేరులో మోదకొండమ్మ ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నాం. స్థానికంగా మహిళా శిశు సంక్షేమం కింద 96 అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. విశాఖ జిల్లాలో గిరిజనులందరికీ గ్రామీణ ఆవాజ్ యోజన కింద 54 వేల ఇళ్లు మంజూరు చేస్తాం. బాబాయిని చంపి నెపం నాపై వేద్దామని కుట్ర చేసిన వారి ఆటలు ఇక సాగనివ్వను.వారి ముసుగులు తొలగించి మీకు రక్షణ కల్పిస్తాం’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలీ

**మంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ఆదివాసీ గిరిజన సంఘం అధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ముందుగా గిరిజన సంఘం జెండా సీనియర్ నేత వి.లైకోన్ ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంఘం అధ్యక్షుడు ఎంఎం శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో సంఘం జిల్లా నేత కొర్రా.త్రినాధ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగ,ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని,ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు,చట్టాలు ప్రభుత్వం రక్షించాలని,ఆదివాసీ ప్రాంతాల్లో విద్య,వైద్యం,రోడ్లు,మంచి నీరు సౌకర్యం కల్పించాలని దాని కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు,అలాగే కేంద్రాల్లోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సం:లో ఆదివాసీ అటవీ సంపదని అదానీ,అంబానీ కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తుందని,కుల,మతా సామాజిక విభజన సృష్టిస్తుందని ఈ విషయం పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు, ఇందులో వైస్.ఎంపీపీపి. సత్యనారాయణ, జి.నారాయణ,ఎస్.గాసిరామ్ దొర,పి.రామదాసు, జి.జిన్నా,కె. డోంబ్రు, ఎస్ఎఫ్ఐ నాయకులుభాస్కర్,అనిత,దివ్య,నందిని,మహాలక్ష్మి,ప్రవీణ్ కుమార్,చరణ్,మహేష్ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు,



# ఘనంగా రాఖీ పండగ వేడుకలు

**డంబ్రిగుడ:- నీలగిరి వార్త ప్రతినిధి**

రాఖీ పండగవేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. అన్నదమ్ములకు అక్క,చెల్లెల్లు రాఖీ కట్టి స్వీట్లు తినిపించి ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో అన్నదమ్ములకు అక్క, చెల్లెళ్లు రాఖీ కట్టి పండగ జరుపుకోవడంతో మండలంలోని ఊరంతా సందడి నెలకొంది. మండల కేంద్రంలోని పర్యట కేంద్రమైన చాపరాయి జలపాతంలో కూడా సందర్శించిన పర్యాటకులు వారి వారి అన్నదమ్ములకు రాఖీలు కట్టి సందడి చేశారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# గాలికొదిలేసిన గిరిజన సంక్షేమం

గిరిజనుల అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. కనీస రహదారులు, వైద్యం, విద్య, మంచినీరు వంటి సదుపాయాలు నేటికీ గిరిజన గూడాల్లో కనిపించవు. ఆపదొస్తే డోలీలో మోసుకు ఆవడం ఇప్పటికీ ఈచూస్తున్నాం. ఇటీవల ఓ గర్భిణిని కాన్పు కోసం డోలీలో వర్షంలో తడుచుకుంటూ మోసుకొచ్చారు. అంటే ఇంకా మనం వారి అభివృద్ధి విషయంలో వెనకబడే ఉన్నామని చెప్పాలి. ఎపిలో పవన్ కళ్యాణ్ డిప్యూటి సిఎం అయ్యాక కొన్ని సమస్యలపై దృష్టి సారించారు. అందుకు ఆయనను అభినందించాల్సిందే. అలాగే తెలంగాణలో సీతక్క అడవిబిడ్డ కావడంతో వారి కష్టాలు తెలుసుకుని ముందుకు సాగుతున్నారు. తనవంతుగా వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే మిగతా రాష్ట్రాల సంగతి పక్కన పెడితే తెలుగు రాష్ట్రాల్లో వారి జీవితాల్లో ఇంకా వెలుగులు నిండలేదు. ప్రభుత్వాలు చెబుతున్నంతగా అభివృద్ధి జరగడంలేదు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం 1994లో ఐక్యరాజ్య సమితి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవంగా ప్రకటించింది. ఏటా ఉత్సవాలు చేయడం, వారికి తాయిలాలు ప్రకటించడం తప్ప గట్టిగా చర్యలకు మాత్రం పూనుకోవడం లేదు. ప్రభుత్వాలు మారినా ఆదివాసీల పట్ల పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతోంది. నేటికీ వైద్యం అందుబాటులో లేదు. ప్రతి సంవత్సరం మలేరియా, -టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో వందలాది మంది మరణిస్తున్నారు. ఆసుపత్రులు ఎన్ని ఉన్నా సరైన మందుల, వైద్యులు, ఇతర సిబ్బంది కొరత వెంటాడుతుంది. సరైన రహదారి సౌకర్యాలు లేక నేటికీ గిరిజనులు డోలీమోతతోనే ఆసుపత్రికి చేరుతున్నారు. కొన్ని సందర్భాల్లో సమయానికి వైద్యం అందక దారి మధ్యలోనే మరణిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో విద్య అందనంత దూరంలో ఉంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల్లో సీట్ల కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అంతంత మాత్రమే సీట్లు ఉండడంతో చదువు మధ్యలోనే ఆగిపోతుంది. సంక్షేమ హాస్టళ్లల్లో సౌకర్యాలు లేమి, పౌష్టికాహారం లోపంతో పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు. చదువుకున్న విద్యార్థులకు సరైన ఉపాధి లేక రోజురోజుకూ నిరుద్యోగ సమస్య తీవ్రంగా తయారైంది. చదువుకున్న యువతీయువకులు వలసలు వెళ్తున్నారు. లక్షల కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద ఉన్న ప్రకృతి మధ్యలో నిరుపేదలుగా జీవనం కొనసాగిస్తున్నారు. మనదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 8.6 శాతం ఆదివాసీలు ఉన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో వీరి సంఖ్య ఎక్కువగా ఉంది. అక్షరాస్యతతో పోలిస్తే గిరిజన ప్రాంతంలో అక్షరాస్యత అతి తక్కువ. మహిళ అక్షరాస్యత 34.67 శాతం. గిరిజనులకు ప్రత్యేక చట్టాలు, హక్కులు రాజ్యాంగం కల్పించింది. వీరి అభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు, పరిపాలన వ్యవస్థ ఉండాలని రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్లో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ అమలు జరగడం లేదు. షెడ్యూల్ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నాన్ షెడ్యూల్ మండలాల్లో వేలాదిమంది గిరిజనులు ఉన్నారు. వీరి గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతంలో కలపాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నా గిరిజన చట్టాలు, హక్కులు, సంక్షేమ పథకాలు వర్తించడం లేదు. మెజార్టీ గిరిజనులు అడవిలో జీవిస్తున్నారు. విలువైన ఖనిజాలు కూడా వీరి నిర్వాసిత ప్రాంతాల్లో ఉన్నాయి. ఇంత విలువైన సంపదను గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఉపయోగించాల్సిన పాలకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఆదివాసీలకు రక్షణగా ఉన్న చట్టాలను బలహీనం చేసి, అటవీ భూమి, సహజ వనరులను బహుళజాతి, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారు. మనం ఎంతో అభివృద్ధి చెందామని భావిస్తున్న ఈ రోజుల్లో కూడా ఆదివాసీలు కనీస సౌకర్యాలు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు నోచుకోలేదు. ఆదివాసీలను భూముల నుండి దూరం చేసే కుట్రలు సాగుతున్నాయి. గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70, అటవీ హక్కుల చట్టాలను ఒక్కొక్కదాన్ని నీరు గారుస్తున్నారు. అటవీ భూముల్ని సాగు చేసుకున్న వారికి అటవీహక్కుల చట్టం ప్రకారం 10 ఎకరాల వరకూ హక్కుపత్రాలు ఇవ్వాలి. కానీ గిరిజనుల సాగులో ఉన్న భూములకు నేటికీ పట్టాలు ఇవ్వడం లేదు. హక్కు పత్రాలు ఇచ్చిన అరెకరం, ఎకరం లోపునే ఎక్కువ మందికి ఇచ్చారు. అడవులను నమ్ముకుని బతుకుతున్న కోట్లాదిమంది బతుకు నాశనం చేసే నిర్ణయం కేంద్రం తీసుకొచ్చింది. గ్రామసభ అనుమతి లేకుండా అటవీ భూములను వివిధ ప్రాజెక్టులకు వినియోగించే ప్రక్రియకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. అటవీ పరిరక్షణ నిబంధనలకి 2022లో నోటిఫైడ్ చేస్తూ కేంద్ర పర్యావరణ అటవీశాఖ ఆదేశాలు జారీ చేసింది. అడవుల్లో నివశించే గిరిజనుల అనుమతి అవసరం లేకుండా భూములు కేటాయింపు జరుగుతోంది. ఇది అత్యంత ప్రమాదకర మని ఇప్పటికే గిరిజన సంఘాలు, పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలో అడవులను నమ్ముకుని కోట్లాదిమంది జీవిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. నదీ జలాలన్నీ ఏజెన్సీల్లోనే ఉన్నాయి. కానీ ఆదివాసీలకు రక్షిత మంచినీరు అందుబాటులో లేదు. ఏజెన్సీ గ్రామాలకు సంపూర్ణంగా విద్యుత్ సదుపాయం లేదు. ఈ సమస్యలను పరిష్కరించకుండా ఎన్ఇన హామీలు ఇచ్చినా గిరిజన సంక్షేమం నెరవేరదని పాలకులు గుర్తించాలి. కనీస సౌకర్యల కల్పన విద్యవిద్యం వంటి విషయాల్లో అడుగులు పడాలి.

# ఓట్ల చోరీ ఆరోపణలపై అఫిడవిట్ ఏది?

**లిఖితపూర్వక రాహుల్ ఎందుకు ఇవ్వలేదు**

**ఎన్నికల సంఘంపై రాహుల్? కు నమ్మకంలేదు**

**అలాంటప్పుడు పదవులకు రాజీనామా చేయండి**

**బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా**

న్యూఢిల్లీ,ఆగస్ట్9నీలగిరి వార్త

ఓట్ల చోరీ ఆరోపణలపై లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లిఖితపూర్వక అఫిడవిట్?ను ఇవ్వనందుకు బీజేపీ తీవ్రంగా విమర్శించింది. ఎన్నికల సంఘంపై రాహుల్? గాంధీకి నమ్మకం లేకపోతే తన పదవికి రాజీనామా చేయాలని పేర్కొంది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఈసీపై నమ్మకం లేకుంటే తమ పదవులకు రాజీనామా చేయాలని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా అన్నారు. దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'రాహుల్ గాంధీ మీడియా ముందుకు వచ్చి నిరాధారమైన ఆరోపణలు చేస్తారు. కానీ రాజ్యాంగబద్ధమైన సంస్థ సాక్ష్యాలు, లిఖితపూర్వక ప్రకటన అడిగితే నిరాకరిస్తారు. అలాగే ఎన్నికల సంఘం నిజాయితీపై ఎలాంటి సందేహం లేదని, సంవత్సరాలుగా నిష్పక్షపాత సంస్థగా పేరు తెచ్చుకుందని సుప్రీం కోర్టు గమనించింది (గతంలోని సుప్రీం కోర్టు తీర్పులను ప్రకారం). రాహుల్ గాంధీ మీకు ఎన్నికల సంఘం, సుప్రీం కోర్టు వ్యాఖ్యలపై నమ్మకం లేకపోతే ఒక పని చేయండి. ముందుగా మీరు లోక్?సభ సభ్యత్వానికి రాజీనీమా చేయండి. ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ కూడా రాజీనామా చేయండి. ఎందుకంటే మీరు ఎన్నికల సంఘంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు' అని భాటియా అన్నారు.రాహుల్ గాంధీ ఓటు ఛోరీ వాదనను అబద్ధమని భాటియా అభివర్ణించారు. అశాంతికర శక్తి రాహుల్ ఇప్పుడు విధ్వంసకుడుగా మారాడని అన్నారు. ఆయన రాజ్యాంగాన్ని, భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈసీ అధికారులను బెదిరించడం ద్వారా రాజ్యాంగ సంస్థలపై యుద్ధం మొదలు పెట్టారని భాటియా విమర్శించారు. ఇక కాంగ్రెస్ పాలిత కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా రాజీనామా చేయాలని గౌరవ్ భాటియా అన్నారు. ఎందుకంటే వారి పార్టీ ప్రధాన నాయ కులకు ఎన్నికల సంఘంపై నమ్మకం లేదని అన్నారు. మీకు అనుకూలంగా ఉంటే ఆమోదిస్తారు, అసౌకర్యంగా ఉంటే తిరస్కరించి ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తారని ఆరోపించారు. అలాంటివి పనిచేయవని అని అన్నారు.బిహార్? ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర మంత్రి ప్రతాప్?రావు జాదవ్ అన్నారు. సాంబా జిల్లాలో సిందూర్ మహా రక్తదాన్ అనే కార్యక్రమాన్ని జాదవ్ ప్రారంభించారు. అనంతరం మీడయాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

'భారత్ ప్రజాస్వామ్య పాలనలో ఉందని, ఎన్నికల సంఘం దానికి ముఖ్యమైన స్తంభం. ఎవరైనా తమకు న్యాయం జరగడం లేదని భావిస్తే, వారు సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు. ఎన్నికలు సంఘం అఫిడవిట్ సమర్పించమని అడిగితే పార్లమెంట్?లో ప్రయాణం చేశానని చెబుతున్నారు. ఆయన స్వయంగా తనను తానే ఇబ్బందుల్లోకి నెట్టుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్ర నుంచి కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలిచినప్పుడు ఈసీ ప్రశంసించారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక ఆరోపణలు మొదలుపెట్టారు' అని జాధవ్ విమర్శించారు.

# ఢిల్లీలో కుండపోత వర్షాలు

## - గోడకూలిన ఘటనలో ఏడురుగు మృతి

న్యూఢిల్లీ,ఆగస్ట్9నీలగిరి వార్త

దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న కుండపోత వర్షం కారణంగా పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. జైత్‌పూర్‌లో శనివారం ఉదయం గోడ కూలిపోవడంతో ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కొంతమంది శిథిలాల కింద చిక్కుకున్నారు. గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారు. రంగంలోకి దిగిన పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీలో భారీ వర్షాలకు గోడకూలి ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. హస్తినలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్టు- తెలుస్తోంది. ఢిల్లీలోని హరినగర్ లో ఈ ఘటన చోటు-చేసుకుంది. ఈ ప్రమాదంలో 8 మందిని రక్షించారు, తీవ్రంగా గాయపడ్డ నలుగురుని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భారీగా కురిసిన వర్షం కారణంగా హరి నగర్‌లోని జైత్‌పూర్ ప్రాంతంలో గోడ కూలిపోవడంతో, పాత ఆలయం పక్కనే ఉన్న జగ్గీలలో నివసిస్తున్న వాళ్లు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా జగ్గీలను ఖాళీ చేయించామని సౌత్ ఈస్ట్ అదనపు డీసీపీ ఐశ్వర్య శర్మ తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ అగ్నిమాపక బృందాలు తక్షణమే రంగంలోకి దిగి సహాయక చర్యను ప్రారంభించాయి. మృతులను షబీబుల్ (30), రబీబుల్ (30), అలీ (45), రుబినా (25), డాలీ (25), రుక్సానా (6) హసీనా (7) గా గుర్తించారు. ఢిల్లీలోని సివిల్ లైన్స్‌లో నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయి ఇద్దరు మృతి చెందిన ఘటన జరిగిన పది రోజుల తర్వాత ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. ఢిల్లీ ఇవాళ భారీ వర్షాలతో అతలాకుతలమైంది. వర్షాల కారణంగా దేశ రాజధానిలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాల కారణంగా వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాల కారణంగా విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం, శనివారం ఉదయం 8.30 గంటల వరకు సప్దర్‌జంగ్‌లోని ఢిల్లీ ప్రాథమిక వాతావరణ కేంద్రంలో 78.7 మి.మీ., ప్రగతి మైదాన్‌లో 100 మి.మీ., లోధి రోడ్‌లో 80 మి.మీ., పూసాలో 69 మి.మీ., పాలంలో 31.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. అటు-, యమునా నది నీటి మట్టం కూడా ప్రమాదకర స్థాయి 204.50 మీటర్లకు చేరుకుంది. ఓల్డ్ రైల్వే వంతెన దగ్గర ఉదయం 9 గంటలకు నీటి మట్టం 204.40 మీటర్లు ఉంది. దీంతో అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# మిలటరీ, సాంకేతిక అంశాలపై రష్యాతో భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు9నీలగిరి వార్త

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు రష్యా రాయబార కార్యాలయం ప్రకటించింది. పౌర విమానాల తయారీ, రసాయన పరిశ్రమ సహా ఇతర వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల పురోగతిని ఇరుపక్షాలు సమీక్షించినట్లు పేర్కొంది. కాగా, ఈనెల 7న పుతిన్‌తో దోవల్ భేటీ అయిన విషయం తెలిసిందే. క్రెమ్లిన్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగు, క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ పాల్గొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లతో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు వధించిన వేళ దోవల్ మాస్కో పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం. అంతేకాదు రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో కట్టుబడి ఉన్నామని పుతిన్‌తో చెప్పాను. ఈ ఏడాది చివర్లో పుతిన్‌ను భారత్‌కు ఆహ్వానించనున్నాను' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి భారత్ తటస్థ వైఖరిని మోడీ స్పష్టం చేశారు. ఇరు దేశాధినేతలు చర్చించుకొని.. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

# చెట్టుకు రాఖీ కట్టిన కేంద్ర మంత్రి

భోపాల్, ఆగస్టు9నీలగిరి వార్త

దేశవ్యాప్తంగా శనివారం రాఖీ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఓ చెట్టుకు రాఖీ కట్టారు మంత్రి శివరాజ్. వృక్షాలు ఆక్సిజన్ అందిస్తాయని, పక్షులు..ఇతర జీవాలు కూడా చెట్లను జీవాధారంగా భావిస్తాయని ఆయన అన్నారు. చెట్టుకు రెండు రాఖీలు కట్టిన ఆయన.. హారతి కూడా ఇచ్చారు. ఆ తర్వాత కొందరు మహిళలు, అమ్మాయిలు.. మంత్రి శివరాజ్‌కు రాఖీ కట్టారు. ఆ ఆడపడుచులను ఆయన ఆశీర్వదించారు.

# ఐసీఐసీఐ బ్యాంకు కనీస బ్యాలెన్స్ రూ. 50 వేలు

న్యూఢిల్లీ, ఆగస్టు9నీలగిరి వార్త

ఐసీఐసీఐ బ్యాంక్ ప్రతి నెలా కనీస బ్యాలెన్స్‌ను పెంచేసింది. కొత్త కస్టమర్లకు ఈ రూల్ వర్తించనున్నది. ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఇది అమలులోకి వస్తోంది. మెట్రో, అర్బన్ లొకేషన్లలో ఉన్న కస్టమర్లు.. తమ సేవింగ్స్ ఖాతాల్లో కనీస బ్యాలెన్స్‌ను 50 వేలు మెయింటేన్ చేయాల్సి ఉంటుంది. పెనాల్టీలు తప్పించుకోవాలంటే కనీస బ్యాలెన్స్ తప్పనిసరి అవుతుంది. బ్యాంక్ తన వెబ్‌సైట్‌లో ఈ తాజా సమాచారాన్ని పోస్టు చేసింది. అయితే పాత కస్టమర్లకు మాత్రం కనీస బ్యాలెన్స్ 10వేలు మాత్రమే ఉంచింది. సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఉన్న కొత్త కస్టమర్లకు.. కనీస బ్యాలెన్స్ 25వేలుగా ఫిక్స్ చేశారు. గ్రామీణ ప్రాంత కస్టమర్లకు దీన్ని 10వేలుగా నిర్ధారించారు. అయితే రూరల్ , సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఉన్న పాత కస్టమర్లకు కనీస బ్యాలెన్స్ 5వేలుగా ఉంది. కనీస బ్యాలెన్స్ మెయింటేన్ చేయని వారు ఆరు శాతం ఫైన్ కట్టాల్సి ఉంటుంది. సేవింగ్స్ ఖాతాలో మూడు సార్లు ఉచితంగా క్యాష్ డిపాజిట్ కోసం అవకాశం కల్పించారు. ఆ తర్వాత ప్రతి ట్రాన్‌జాక్షన్‌కు 150 చెల్లించాల్సి ఉంటుంది. కాంప్లిమెంటరీ క్యాష్ విత్‌డ్రాలను నెలకు మూడుసార్లు మాత్రమే చేశారు. సేవింగ్స్ అకౌంట్‌లో థార్డ్ పార్టీ క్యాష్ డిపాజిట్ ప్రతి ట్రాన్‌జాక్షన్‌కు 25వేలుగా ఫిక్స్ చేశారు.

# సోదరీ సోదరిమణులకు మోదీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు9నీలగిరి వార్త

రాఖీ పండుగ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ఈ పండుగ సోదరీ-సోదరుల మధ్య ప్రేమను మరింత పెంచుతుందని గుర్తు చేశారు. అలాగే, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కూడా ఈ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సోదరీ-సోదరుల మధ్య ప్రేమ, నమ్మకం, రక్షణ వంటి అవినాభావ బంధాన్ని సూచిస్తుందని ఆయన అన్నారు. ఈ పండుగ మీ జీవితంలో ఆనందం, ఉత్సాహం నింపాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ పండుగ సోదరీమణుల రక్షణ స్ఫూర్తిని మరింత బలపరుస్తుందని ఆయన ఆశించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గారు కూడా ఈ సందర్భంగా తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ శుభ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. ఈ పండుగ రాఖీ దారం పవిత్రతకు చిహ్నం మాత్రమే కాదు, సోదరీమణుల గౌరవం, భద్రత, ఆనందం, శ్రేయస్సుకు నిబద్ధత కూడా అని గుర్తు చేశారు. ఈ పండుగ మనలో రక్షణ స్ఫూర్తిని బలపరచాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఇదే రోజున, మన దేశ చరిత్రలో మరో ముఖ్యమైన సంఘటన కూడా జరిగింది. అదే క్విట్ ఇండియా ఉద్యమం జరిగిన రోజు. నేడు 83వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి మోదీ గారు ఆ ఉద్యమంలో పాల్గొన్న ధైర్యవంతులకు నివాళులు అర్పించారు. బాపు గారి స్ఫూర్తిదాయక నాయకత్వంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ధీరులందరినీ మనం కృతజ్ఞతతో గుర్తుంచుకుంటామని గుర్తు చేశారు. ఆ ఉద్యమం అనేక మంది ప్రజలను స్వేచ్ఛ కోసం ఏకం చేసిందని, మన స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించినట్లు వెల్లడించారు.

# అన్నా చెల్లెళ్ల అనురాగానికి గుర్తె రక్షా బంధన్

## - ప్రభుత్వ చీఫ్ వీఫ్ కు రాఖీ కట్టిన చెల్లెలు

**తాండూరు, ఆగస్టు 9**

అన్నా చెలెళ్ల అనురాగానికి గుర్తె రక్షా బంధన్ అని ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్బంగా ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డికి ఆయన సోదరీమణి పుల్ల నర్మదా రెడ్డి రాఖీ కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడు కు రాఖీ కట్టిన మంత్రి సీతక్క

**ఎల్బీనగర్ నీలగిరి వార్త ఆగస్టు 9**

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ నివాసానికి వచ్చి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్క .. మధుయాష్కీ కుటుంబ సభ్యులుతో మాట్లాడి అనుబంధం, ఆత్మీయతను పంచుకున్నారు.అంతేకాకుండా మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, వరంగల్ మేయర్ గుండు సుధారాణి , బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి , మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు , ఇందిరా శోభన్ గార్లు కూడా మధుయాష్కీ నివాసానికి వచ్చి రాఖీలు కట్టారు..





# అన్నాచెల్లెళ్ల అక్కదమ్ముల ప్రేమ అనురాగానికి ప్రతీక రక్షాబంధన్

## హయత్ నగర్ కార్పొరేటర్ కు రాఖీ కట్టిన సోదరిమణి

**హయత్ నగర్ నీలగిరి వార్త (ఆగస్టు 9)**

అక్కాచెల్లెళ్ల అన్నదమ్ముల అనురాగానికి గుర్తే రక్షాబంధన్ అని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు.రాఖీ పండగ సందర్బంగా హయత్ నగర్ కార్పోరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి ఆయన సోదరుడు కళ్లెం జయవర్ధన్ రెడ్డి లకు వారి సోదరమని నవజ్యోతి ,రాఖీ కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ కు రాఖీలు కట్టినఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు





**ఎల్బీనగర్ నీలగిరి వార్త ఆగస్టు 9**

రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శనివారం టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నివాసానికి విచ్చేసి రాఖీ కట్టారు. మహిళా కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి , నాగోల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మంజులా రెడ్డి , కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయ కమిటీ డైరెక్టర్ కంచర్ల కవిత ,రోజా రెడ్డి , టీజేఎస్ నాయకురాలు పుష్ప లీల , ఈశ్వరీయ బ్రహ్మకుమారిస్ విద్యాలయ సంస్థ ప్రతినిధులు సిస్టర్ కవిత తదితరులు హాజరై రాఖీ లు కట్టారు.

# అరకు కాఫీ బ్రాండింగ్ కి టాటా సంస్థతో ఎంఓయూ

### ఐటీడీఏలతో రబ్బర్, కాఫీ బోర్డులు ఒప్పందాలు

### పర్యాటకంలో హెూమ్ స్టేల అభివృద్ధికి ముందుకొచ్చిన ఓయో

### ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో గిరిజనుల అభివృద్ధికి కుదిరిన 21 ఒప్పందాలు

**ఏఎస్ఆర్ జిల్లా/ పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ఆదివాసీలకు జీవనోపాధి అవకాశాలు, వ్యవసాయ అభివృద్ధి, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించటం లాంటి అంశాల్లో ఏపీ ప్రభుత్వం కీలకమైన ఒప్పందాలను కుదుర్చుకుంది. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందాలు కుదిరాయి. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని వివిధ సంస్థలు ఈ ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. అరకు కాఫీ మార్కెటింగ్ సహా వివిధ అటవీ, గిరిజన ఉత్పత్తులకు దేశీయంగా, విదేశాల్లో మార్కెటింగ్ కల్పించేలా ఈ అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. రంపచోడవరం ఐటీడీఏ ప్రాంతంలో రబ్బరు సాగును ప్రోత్సహించేందుకు వివిధ మౌలికసదుపాయాల కల్పన, సాగు విస్తరణ కోసం కేంద్రీయ రబ్బర్ బోర్డు ఐటీడీఏ తో ఒప్పందం కుదుర్చుకుంది. గిరిజన ఉత్పత్తుల విక్రయాలు, అరకు కాఫీకి ప్రోత్సాహం కల్పించేందుకుగానూ జీసీసీతో ఒప్పందం కుదిరింది. స్థానికంగా డ్వాక్రా మహిళలు రూపొందించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అరకు కాఫీ కియోస్క్ ను మెప్మా ద్వారా ఏర్పాటు చేసేందుకు కూడా మరో ఒప్పందం కుదిరింది. ఇక గిరిజన సహకార కార్పొరేషన్ ఉత్పత్తులను అమెరికా లాంటి దేశాల్లో విక్రయించేందుకుగానూ హాతీ సర్వీసెస్ ఎల్ఎల్ సీ కంపెనీతోనూ జీసీసీ ఒప్పందం చేసుకుంది. యూఎస్ఏలోనూ జీసీసీ సంస్థ తన రీటైల్ ఆపరేషన్స్ చేపట్టేలా ఈ ఒప్పందం తోడ్పడనుంది. గిరిజన ఉత్పత్తులను ఏపీతో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విక్రయించేందుకు గానూ ట్రైఫెడ్ -ఏపీ జీసీసీలు సంయుక్తంగా రీటైల్ షోరూమ్ లను ఏర్పాటు చేసేందుకు ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. గిరిజనుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ఉద్దేశించి ఈ ఒప్పందం తోడ్పడనుంది. అలాగే షోరూముల వద్ద అరకు కాఫీ కియోస్క్ లను ఏర్పాటు చేయాలని కూడా ఒప్పందంలో అవగాహన కుదిరింది. ప్రముఖ కార్పొరేట్ దిగ్గజం టాటా కన్స్యూమర్స్ సంస్థ కూడా ఆర్గానిక్ అరకు కాఫీని బ్రాండ్ చేసేందుకు, మార్కెట్ చేసేందుకు జీసీసీతో ఒప్పందం చేసుకుంది. చింతపల్లిలో రెడ్ చెర్రీ పండ్ల రైపెనింగ్, ప్రాసెసింగ్ యూనిట్ సహా మౌలిక సదుపాయాల కల్పన కోసం సబ్ కో సంస్థ ఎంఓయూని కుదుర్చుకుంది.

### గిరిజన ప్రాంతాల్లో హెూమ్ స్టేల అభివృద్ధికి ఎంఓయూలు

ప్రస్తుతం ఉన్న ప్రాంతంతో పాటు అదనంగా 1600 హెక్టార్లలో కాఫీ ప్లాంటేషన్ విస్తరించేందుకు ఐటీసీ సంస్థ ఐటీడీఏ పాడేరుతో ఒప్పందం చేసుకుంది. ఇప్పటికే 4010 హెక్టార్లలో స్థానిక రైతుల సహకార సంస్థతో కలిసి ఐటీసీ కాఫీని సాగుచేస్తోంది. కాఫీ బోర్డు కూడా గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగు విస్తరణ, నాణ్యమైన కాఫీ పంట ఉత్పత్తి, సాగులో సుస్థిర విధానాల అమలు కోసం ఒప్పందం చేసుకుంది. గిరిజన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో






మార్కెటింగ్ కల్పించే అంశంపై ఫ్రాంటియర్ మార్కెటింగ్, ఈజీ మార్ట్ సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాన్ని చేసుకున్నాయి. పసుపు ఉత్పత్తి, వివిధ టర్మరిక్ ఉత్పత్తులకు మార్కెటింగ్ ను అనుసంధానించటం, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎక్విప్ సంస్థ ఐటీడీఏతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీజన్ల వారీగా ఉత్పత్తి అయ్యే అటవీ ఉత్పత్తులను గిరిజన మహిళా సంఘాల ద్వారా విక్రయించేందుకు వీలుగా అవగాహన కల్పించేందుకు ఐఎస్బీ సంస్థ మరో కీలకమైన ఒప్పందం చేసుకుంది. ఇక పర్యాటక రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో హెూమ్ స్టేలను ఏర్పాటు చేసేందుకు ఓయో హెూమ్స్, హెూమీ హట్స్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. గిరిజన విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుకోసం మార్పు సొసైటీ కూడా ఎంఓయూ చేసుకుంది. అలాగే ప్రకృతి సేద్యం, మార్కెటింగ్ సదుపాయాలు, జీవనోపాధి తదితర అంశాల్లోనూ అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. గిరిజన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పర్చేందుకు ఏపీ టూరిజం ఫోరం ముందుకు వచ్చింది.

# అన్నాచెల్లెళ్ల అక్కదమ్ముల ప్రేమ అనురాగానికి ప్రతీక రక్షాబంధన్

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు రాఖీ కట్టిన సోదరీమణులు

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఆగస్టు 9)**

అక్కాచెల్లెళ్ల అన్నదమ్ముల ప్రేమ అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా అన్నారు.రాఖీ పండుగను పురస్కరించుకుని ఉప్పల శ్రీనివాస్ గుప్త కు ఆయన సోదరీమణులు సోమ నాగరాణి,కసనగొట్టు మంజుల రాఖీ కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# చైనా భారత్ యుద్ధంలో అమరులైన యాదవ సోదరుల కలశ యాత్ర జయప్రదం చేయండి

దేవరకొండ నీలగిరి వార్త

అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో తలపెట్టిన రీజాంగ్లరడ్ యాత్రను జయప్రదం చేయాలని అఖిలభారత యాదవ మహాసభ నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్ , దేవరకొండ పట్టణ అధ్యక్షుడు నల్లగాసు విజయకుమార్ తెలిపారు. శనివారం దేవరకొండ యాదవ భవనంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో తలపెట్టిన యాత్ర వివిధ రాష్ట్రాల లో విజయవంతంగా పూర్తిచేసుకుని ఈ నెల 9న తెలంగాణ రాష్ట్రానికి ప్రవేశిస్తుందని తెలిపారు. ఈనెల 11 రాత్రి చారకొండ నుండి బయలుదేరి 12న , ఉదయం 10 గంటలకు దేవరకొండకు చేరుకుంటుందని యాదవ సోదరులు ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. నల్లగొండ నుంచి సూర్యాపేటకు యాత్ర వెళుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధాకర్ యాదవ్ , రాష్ట్ర కార్యదర్శి లోడంగి గోవర్ధన్ యాదవ్ , మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, అబ్బానోని శ్రీనివాస్ యాదవ్, నేతాల వెంకటేష్ యాదవ్, కొండ్ర శ్రీశైలం యాదవ్, నేతాల వెంకటేశ్ యాదవ్ ,శవ్వ నారాయణ యాదవ్, గడ్డం వెంకటయ్య యాదవ్, బచ్చనమోని వెంకటయ్య ,నోముల యాదయ్య, ఇది రాములు, నేతల నరసింహ, నేతల వెంకటేష్ డిష్, గెలమోనియాదయ్య, ఎల్ఐసి గొర్ల శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రమ బాలికల పాఠశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం

దేవరకొండ నీలగిరి వార్త

ఆదివాసుల హక్కులను కాపాడడం కోసం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహిస్తూ ఆనాటి ఆదివాసుల హక్కుల కోసం పోరాడి అమరులైన ఆదివాసులకు నివాళు లర్పిస్తున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.దేవరకొండ పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం – గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో అధికారులు,నాయకులు, విద్యార్థులు, ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ప్రాచీన చరిత్రకు,సంస్కృతికి, సంప్రదాయాలకు, నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసుల సొంతం. ప్రకృతిమాత బిడ్డలైన గిరిపుత్రులకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.స్వాతంత్ర్య భారత దేశంలో ఆదివాసీ గిరిజన ప్రజలు ఇంకా సమానత్వం కోసం, హక్కుల కోసం,పోరాటాలు చేస్తూ,భూమి కోసం,భుక్తి కోసం, వివక్ష లేని సమాజం కోసం ఇంకా ఉద్యమిస్తూనే ఉన్నారని ఆదివాసీల హక్కులను పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.గిరి పుత్రులు, వనవాసీలు ప్రత్యేకమైన ఆచార, సంస్కృతీ, సాంప్రదాయాలను కలిగి ఉంటారని చెప్పారు. ఆదివాసీల ఉనికి, మనుగడ,హక్కుల పరిరక్షణకు గాను ప్రపంచవ్యాప్తంగా ఆగష్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరపాలని ఐక్యరాజ్యసమితి 1994 లో ప్రకటించిందని తెలిపారు. ఆదివాసీల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి టి డబ్ల్యూ చత్రు నాయక్ మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ దేవరకొండ ఎంపీడీవో డానియల్ కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి





తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, హాస్టల్ హెచ్డబ్ల్యూవో శేఖర్ రెడ్డి, లక్ష్మయ్య సైదులు పూల్యా నాయక్, సైదా నాయక్ , నిరంజన్ రాపోలు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా సంతోషిమాత జన్మదిన వేడుకలు

ప్రత్యేక క పూజలు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

బంగారు రాఖీ అమ్మవారికి అలంకరించిన ఆలయ కమిటీ

నీలగిరి వార్త, సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సంతోషిమాత జన్మదినం సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ అమ్మవారికి తెల్లవారుజామున 108 కలశము లతో అభిషేకం నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు బ్రాహ్మండ్లపల్లి మనోహర్ గుప్త దంపతులు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఖీ ఉత్సవం నిర్వహించి భక్తుల సహకారంతో తయారు చేయించిన వెండి గిన్నె, ప్లేట్లు, గ్లాసులు అమ్మవారికి సమర్పించారు. భక్తులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకున్నారు. సంతోషిమాతకు ఉద్యాపన వ్రతం, వడిబియ్యం, మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని- వెన్నెల్లో పారాయనం, నామకరణ మహోత్సవం, పవలింపు సేవ కార్యక్రమాలు నిర్వహించి మూడు రోజులుగా జరుగుతున్న జన్మదిన వేడుకలను పరిసమాప్తి చేశారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి శ్రీ సంతోషిమాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి శ్రీ సంతోషిమాత దేవాలయానికి ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. దేవాలయ నిర్మాణ సమయంలో సలహాలు సూచనలు అందించే వారన్నారు. దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ ల తో పాటు కమిటీ సభ్యులు దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. త్వరలో కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించు కుంటామని తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి పాలవరపు రామమూర్తి, దేవాలయ కమిటీ సభ్యులు







పబ్బా ప్రకాశ రావు, దేవరశెట్టి సోమయ్య, బెలిదె అశోక్, మహంకాళి ఉపేందర్ , గోపారపురాజు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవి దత్తు, సంతోష్, రవిశంకర్, శివ ప్రసాద్, తోట లక్ష్మీ నరసింహారావు, దేవాలయ సహాయఅర్చకులు భట్టారం వంశీకృష్ణశర్మ, అశోక్ మిశ్రా దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

## - సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్

నీలగిరి వార్త, సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా వ్యభిచారం.జూదం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణం లోని ఆర్వి హాస్పిటల్ పక్కన శ్రీశ్రీ నగర్ లో కొందరు వ్యక్తులు నామ సైదులు అనే వ్యక్తి ఇంటిని స్థావరంగా చేసుకొని జూదం ఆడుతున్నట్లు పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. 8 మందిని అరెస్టు చేసినట్లు వారి వద్ద నుండి 42 వేల నగదు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఎవరైనా బహిరంగంగా మద్యపానం చేసిన, జూదం, వ్యభిచారం,రాత్రి వేళల్లో ఆకతాయిలో పట్ల పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలియజేశారు.



# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దు

నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం , సూర్యాపేట జిల్లా



వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడం కోసం కళాశాలపై నిరాధార ఆరోపణలు చేస్తూ కళాశాలలో చదివే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఒకటి రెండు సంవత్సరాలుగా స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై కొద్దిమంది అవినీతి ఆరోపణలను తరచుగా చేస్తున్నారు, కానీ దానిని రుజువు చేయుటకు అవకాశాలు వచ్చినా వాటిని వినియోగించుకోకుండా మరలా మరలా ఆరోపణలు చేయడం వలన కోదాడ పరిసర ప్రాంతాలలోని బాలికల విద్యా వికాసానికి, అభివృద్ధికి అవరోధంగా ఈ ఆరోపణలు నిలుస్తాయని భావిస్తున్నాము. ఎవరినైతే ఈ అవకతవకలకు ,అవినీతికి బాధ్యులుగా భావిస్తున్నారో వారు నిజ నిర్ధారణకు రమ్మని పిలిచినప్పుడు ఆ అవకాశాన్ని ఫిర్యాది దార్లు ఎందుకు వినియోగించుకోవడం లేదు అనేది ప్రశ్నార్థకం. నిజంగా అవినీతికి, అవకతవకలకు పాల్పడడం, నిబంధనలు పాటించకపోవడం మాత్రమే ఆరోపణలకు కారణాలు అయితే చట్ట ప్రకారం, చట్ట పరిధిలో పరిష్కారాన్ని కనుగొనాలి . అలా కాకుండా వ్యక్తిగతంగా వారి కుటుంబాలను అంతం చేసే వరకు వెళ్లడం అనేది అత్యంత నికృష్టమైన చర్య అని భావిస్తున్నానన్నారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ గత రెండు రోజులుగా కుటుంబ సమేతంగా ఈ ఆరోపణలకు సమాధానం చెప్పుటకు , అపోహలను నివృత్తి చేయుటకు తన సమయాన్ని కేటాయిస్తూ ఒక ప్రదేశంలో నిరీక్షించడం అనేది సమస్య కు పరిష్కార మార్గాన్ని సూచిస్తున్నది. ఆరోపణలు చేస్తున్నవారు వారు అట్టి అవకాశాన్ని వినియోగించుకోకపోవడాన్నీ ఎలా అర్థం చేసుకోవాలో తెలియడం లేదన్నారు. ఏ దురుద్దేశం లేకపోతే ఆ సమయంలో మధ్యవర్తులను తీసుకొని వెళ్లి ఆరోపణల లోని నిజాయితీని నిరూపించు కున్నట్లయితే బాగుండేదన్నారు. దయచేసి ఇప్పటినుంచైనా ఆ కళాశాలపై అసంబద్ధమైనటువంటి ఆరోపణలను బహిరంగంగా చేసి తద్వారా ఈ ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల బాలికల ఉన్నత విద్యకు భంగం కలగకుండా ఉండేందుకుగాను వారు ప్రయత్నిస్తారని, ప్రయత్నించాలని కోరుకుంటున్నాను అన్నారు.

# ఘనంగా గాయత్రి యజ్ఞం

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు 9

నూలు పుట్టినరోజు అయిన శ్రావణ పౌర్ణమి (జంధ్యాల పౌర్ణమి) పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం చండూరు పట్టణంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహా గాయత్రీ యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గుర్రం సత్యనారాయణ పంతులు మంత్రోచ్ఛారణతో ప్రత్యేక పూజలతో, సామూహిక నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరుపుకొని గాయత్రి మంత్రం చారణతో జంధ్యాలను ధరించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మార్కండేశ్వర స్వామి ఆలయ ట్రస్టు చైర్మన్ కోమటి వీరేశం,ఉపాధ్యక్షులు గంజి యాదగిరి,ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ రావిరాల నగేష్ , పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య,ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ శ్రీ గుంటి వెంకటేశం,చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం,యువజన సంఘం అధ్యక్షులు గంజి గంగాధర్,వెంకటేశం, అంజయ్య, సత్తయ్య, బిక్షం, అశోక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు



# నీటి సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

గ్రామీణ ప్రాంతాల నీటి సమస్య పరిష్కారమే తన ముఖ్య ఉద్దేశమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. కట్టకొమ్ము తండా గ్రామ పంచాయతీలో జాల్ తండా వడ్డరోనిగూడెం నీటి సమస్య కొన్ని రోజుల నుండి ఇబ్బంది పడుతున్న ఇబ్బందులు పడుతున్నారని కట్ట కొమ్ముతాండ మాజీ మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య నాయక్ ఎమ్మెల్యే డిస్టిక్ తీసుకొచ్చారు.రాఖీ పౌర్ణమి పౌర్ణమి పురస్కరించుకొని ఆడపడుచులకు కోసం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ వెంటనే స్పందించి ఎస్ డి ఎఫ్ నిధులు నుండి మోటర్ పైపులు వైర్లు కేటాయించడం జరిగిందని మాజీ సర్పంచ్ తెలిపారు . ఈ సందర్భంగా ఆ యొక్క మోటర్ ను మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ పాండు నాయక్ , నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడావత్ సాగర్ చౌహాన్, సైదులు, శ్రీను ,నరసింహ లతో కలిసి ప్రారంభించారు .



## ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 9**

గట్టుప్పల్ మండలం తెరటుపల్లి గ్రామ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి 15 లక్షలు మంజూరు చేయించారు.శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నామని జగన్నాథం ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు.అడగగానే నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం,గ్రామ శాఖ అధ్యక్షులు గిరి శంకర్, బండారి రాములు, చలమల్లఇంద్రారెడ్డి, బెధరకోట శ్రీనివాసులు, వీరమల్ల మల్లేష్, బరిగెల లక్ష్మయ్య, బొట్ట ముత్తయ్య,రవి, బండారి ఆంజనేయులు, వెంకన్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 9**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను గట్టుపల్ మండలం తేరటుపల్లి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తలోని బస్టాండులో పార్టీ నాయకులు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలచే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. టపాసులు బాణాసంచా కాల్చిసంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైల మాట్లాడుతూ... నియోజకవర్గ వ్యాప్తంగా పేదవారు కంటిచూపుతో బాధపడవద్దని సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఎందరికో కంటిచూపు తీసుకొచ్చిన ఘనత లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి గారి దేనని ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గిరి శంకర్, చలమల ఇంద్రారెడ్డి, గిరి సత్తయ్య,బండారు రాములు, బెదరకోట శ్రీనివాస్, బొడ్డుపల్లి ఇస్తారి, చెరుపల్లి వెంకటేశం, పగిల నరేష్, బోట్ట రవి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి కందులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు రోడ్డు ప్రమాద ఘటనలో మృతులకుమంత్రి కందుల దుర్గేష్ సంతాపం తెలిపారు.కానూరు అగ్రహారానికి చెందిన ఇద్దరు బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా చెరో రూ.10వేల వ్యక్తిగత ఆర్థిక సాయం అందజేసారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.పెరవలి మండలం కానూరు అగ్రహారం కి చెందిన దవులూరి సుబ్రహ్మణ్యం (44), లంకే ప్రసాద్(26)లు శనివారం తెల్లవారుఝామున 6.30 గం.లకు కడియపు లంకలో పూల కుండీల లోడ్ పనికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కొవ్వూరు దగ్గర విజ్జేశ్వరం -సీతంపేట సమీపంలో రంగా విగ్రహం దగ్గర వెనకనుండి వస్తున్న లారీ వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం స్థానికులు వారిని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ హుటాహుటిన కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని మృతదేహాలను పరిశీలించారు. ఘటనపై వివరాలు ఆరా తీశారు. తక్షణ సాయంగా బాధిత కుటుంబాలకు చెరో 10000 రూ ల వ్యక్తిగత ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరపున వారికి సాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రయాణాల సమయంలో జాగ్రత్తగా ఉండాలని, ఏ కుటుంబానికి ఈ పరిస్థితి రావొద్దని మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు.



# కోదాడ ప్రజలకు తీపి కబురు

**కోదాడ కేంద్రానికి జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు....,.**

**కే.ఆర్.ఆర్ కళాశాల సమీపంలో 19.12 ఎకరాలలో శాశ్వత భవనం ఏర్పాటు**

**భవన నిర్మాణానికి 50 కోట్లు మంజూరు**

**గ్రామీణ ప్రతిభావంతులకు ఉచిత నాణ్యమైన సి.బి.ఎస్.ఇ విద్య**

**ఫలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి**

**కోదాడ నియోజకవర్గ ప్రజలకు తీపి కబురు.**

**నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం , సూర్యాపేట జిల్లా .....**

గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ ఉండి వెనుకబడి పోతున్న విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన సి.బి.ఎస్.ఇ విద్యను అందించేందుకు గాను కోదాడ నియోజకవర్గ కేంద్రంలో జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు అయ్యింది. స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ రెడ్డి అభ్యర్థన మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 50 కోట్ల నిధులతో కోదాడ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయించాలని పట్టుబట్టి మరీ సాధించారు.కోదాడ నియోజకవర్గ కేంద్రంలోనీ బాలాజీనగర్ ప్రాంతంలో ఉన్న కే. ఆర్ ఆర్ కళాశాల సమీపంలో 19.12 ఎకరాల విస్తీర్ణంలో ఈ జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.గ్రామీణ భారతాన్ని అక్షరాస్యతలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 1986 లో జవహర్ నవోదయ విద్యాలయల వ్యవస్థను ప్రారంభించిన విషయం విదితమే.ఆరు నుండి 12 వరకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఉచిత భోజనం,వసతి,భోజనం పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించి అక్షరాస్యత లో భారతదేశాన్ని సింహ బాగంలో ఉంచాలి అన్నది దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సంకల్పం అన్నది యావత్ భారతదేశానికి తెలిసిందే.గ్రామీణ భారతంలో ప్రతిభ ఉండి చదువుకు అవకాశాలు లేని విద్యార్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసే ఈ విద్యాసంస్థల ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించిన విషయం అందరికీ తెలిసిందే అటువంటి ప్రతిష్టాత్మకమైన నవోదయ జవహర్ విద్యాలయాన్ని కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ అభ్యర్థన మేరకు రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పట్టుబట్టి కేంద్రాన్ని ఒప్పించి సాధించడం అభినంద నియమని ఈ ప్రాంత విద్యాధికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మా ఆచార సంప్రదాయాలు మరల గుర్తు చేశారు

**- వలాబు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు - అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**







**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మా ఆచార సంప్రదాయాలను మరల గుర్తు చేశారు అని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆనందం వ్యక్తపరిచారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోనాం లో శనివారం నిర్వహించిన ఆదివాసి దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి ఆచార్య వ్యవహారాలు, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను చూసి సంతోషం వ్యక్తం చేశారు. గిరిజన ఆచార వ్యవహారాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఈ సందర్భంగా అన్నారు. ఆదివాసుల అభివృద్ధికి ప్రభుత్వం అధికారులు కృషి చేస్తున్నారని ప్రతి ఒక్కరు సద్వి నాగుపర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా మైదాన ప్రాంత గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను చోడవరం, ఎరమంచిలి, మాడుగుల ఎమ్మెల్యేలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆమె దేవరాపల్లిలోని వలాభు రోడ్డు, రావికమతంలోని గిరిజన గ్రామాలకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుం దన్నారు. అనంతరం మైదాన ప్రాంత గిరిజన గ్రామాల గిరిజనులు తమ తమ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆదివాసి ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ పలువునే ఆకట్టుకున్నాయి. అంతకుముందు అనకాపల్లి జిల్లా కలెక్టర్ మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి రాఖీ కట్టగా ఎమ్మెల్యే పట్టు వస్త్రాలను కలెక్టర్కు అందజేశారు, ఈ సంఘటన సబీకులను కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీలు, ఆదివాసీల సంఘ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధురాలి హత్య , నిందితుడు పరార్ కేసు నమోదు చేసిన పోలీసులు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి వృద్ధురాలిని హత్య చేసిన సంఘటన మండలంలో తీవ్ర సంచలనం సృష్టించింది. మండలంలోని ఎల్బీ పట్నం గ్రామానికి చెందిన గండి పైడితల్లమ్మ(70) శనివారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన పవన్ సాయి (25) దాడి చేయగా ఆమె కాలువలో పడిపోవడంతో పక్కనే ఉన్న రాయితో ముదిరాలని కొట్టడంతో ఆమె సంఘటన స్థలంలోనే మృతి చెందింది, దాడి సంఘటన చూసిన ప్రత్యక్ష సాక్షులు కేకలు వేయగా నిందితుడు పారిపోయాడు. పవన్ సాయి చెడు వ్యసనాలకు బానిసై మతిస్థిమితం కోల్పోయాడని. విశాఖపట్నం మానసిక చికిత్సాలయంలో కొన్నాళ్లు చికిత్స సైతం పొందాడని. అతని కుటుంబీకులు అంతా విశాఖపట్నంలోని కంచరపాలెం లో నివాసం ఉంటున్నారని గ్రామస్తులు తెలిపారు. అక్కడే ఉంటూ రెండు రోజుల క్రితం స్వగ్రామమైన ఎల్బీ పట్నం గ్రామానికి వచ్చాడని తెలుస్తుంది.



పవన్ సాయి మతిస్థిమితం సక్రమంగా లేకపోవడంతో పాటు గంజాయి మద్యం అధికంగా సేవిస్తూ పిచ్చిపిచ్చిగా ప్రవర్తించేవాడని గ్రామస్తులు చెబుతున్నారు. శుక్రవారం సాయంత్రం గంజాయి మద్యం అతిగా సేవించి పిచ్చిపిచ్చిగా గ్రామంలో కేకలు వేస్తూ తిరిగినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. శనివారం తెల్లవారుజామున మత్తుతోనే వృద్ధురాలి పై దాడి చేశాడని గ్రామస్తులు



వృద్ధురాలు మృతి చెందడంతో మృతురాలి కుమారుడు పూర్ణ శ్రీనివాసరావు ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై బి సతీష్ సంఘటన స్థలానికి వెళ్లి శవ పంచనామ పూర్తి చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, నిందితుడు పరారీలో ఉన్నాడని నిందితుడి కోసం గాలిస్తున్నట్లు ఎస్సై సతీష్ విలేకరులకు తెలిపారు.

# ముఖ్యమంత్రి కి రాఖీ కట్టిన

## వరంగల్ మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి , రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ సితక్కతో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హైద్రాబాద్ లోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా రాఖీ కట్టి, ఆయుష్మాన్ భవ మరియు ఆయురారోగ్యాలతో ఆయన ప్రజాసేవ మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.



# వైభవంగా పవిత్రోత్సవాల మహా పూర్ణాహుతి కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుపబడుతున్న పవిత్రోత్సవాలు నేటితో ముగిశాయి. ఈ రోజు పవిత్రోత్సవక్షతు మహాపూర్ణాహుతి జరుపబడిన అనంతరం అమ్మవారికి పవిత్ర ధారణం జరిపి భక్తులను దర్శనానికి అనుమతించారు. వందలాది మంది భక్తులు పవిత్రలు అలంకరింపబడిన అమ్మవారిని దర్శించి పులకించిపోయారు. భద్రకాళి శరణం మమ అనే నామస్మరణతో దేవస్థానం మారుమ్రోగింది. సంవత్సరం మొత్తంలో అమ్మవారికి జరుపవలసిన పూజారాధనములలో అర్చకులవల్లగాని, భక్తులవల్లగాని, అధికారులవల్లగాని సంభవించిన లోటుపాట్లు తెలిసీతెలియక జరిగిన అపచారములవల్ల సంక్రమించిన పాపము తొలగిపోయి శుద్ధిసంవాదనంతో పాటు అమ్మవారికి జరుపబడిన సంవత్సర అరాధనా సంపూర్ణ ఫలప్రాప్తి జరిగి లోకకళ్యాణం కోసం ఈ పవిత్రోత్సవాలను దేవాలయాలలో జరుపుతారు. దేశం మొత్తంలో శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయం వైదికాగమనుసారం అరుపబడే పూజావిధానానికి అధారిటీగా ప్రజలు చెప్పుకుంటారు. ఇక్కడ జరిగే ఏ క్రతువైనా, ఉత్సవమైనా, ఆరాధనకైనా శాస్త్రాధారం తప్పకుండా ఉండితీరుతుంది. కాబట్టి వైదిక ఆగమ అనుయాయులు భద్రకాళి గుడి సంప్రదాయాన్నే ఆచరణలో పెట్టుకుంటారు.శనివారం శ్రావణ పౌర్ణమి రక్షాబంధన కార్యక్రమాన్ని వేలాదిమంది భక్తులకు పురోహితులు రక్షాబంధాన్ని జరిపారు. శ్రావణపౌర్ణమి రోజున పురోహితుడు ప్రజలకు రక్షాబంధనాన్ని జరపాలని భవిష్య పురాణంలో ఉన్నట్లు భద్రకాళి శేషు తమ ప్రవచనంలో తెలిపారు. ఇంట్లో ఆడపడచులతో ఆచారం ప్రకారం రక్షాబంధనం జరుపుకున్ననూ శాస్త్రపద్ధతిని అనుసరించి మంత్రోచ్చారణతో పురోహితుడి చేత రక్షయనం జరుపుకోవడం భక్తులు అదృష్టంగా భావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు శ్రీ శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి, రామేశ్వరరావు, తొగరు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# కమర్సు బాలసుబ్రహ్మణ్యం కుమార్తె శ్రీబాల వివాహ వేడుకల్లో పాల్గొని

### నూతన వధు వరులను

### ఆశీర్వదించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హైదరాబాదు లోని సంప్రదాయ వేడుకలో (శిల్పకల వేడుక - హైటెక్ సిటీ) బీజేపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయ కార్యదర్శి జాతీయ కార్యవర్గ సభ్యులు బాల సుబ్రహ్మణ్యం కమర్సు కుమార్తె చి :ల సౌ : శ్రీబాల కమర్సు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ.ఈ వివాహ వేడుకల్లో త్రిపుర గవర్నర్ ఇంద్రాసిన రెడ్డి , మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ , రాష్ట్ర ఆర్గనైజషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమెందర్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు NVSS ప్రభాకర్ , భరత్ MP contested నాగూర్ కర్నూల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ ఎర్రబెల్లి ప్రదీప్ రావు , అల్లం నాగరాజు , కాచం రమేష్ జి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నరు



# సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసార%శీ%గా జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సిఈఓ రామిరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# శ్వేతార్క దేవాలయంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

### ఘనంగా జరిగిన సంతోషిమాత జయంతి.

### వైభవంలో హయగ్రీవ స్వామి జయంతి వేడుకలు.

### శ్రవణా నక్షత్ర పూజలు

### సత్యనారాయణ స్వామి వ్రతం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు రాఖీ పండుగ సందర్భంగా దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ సకల శుభాలు కలిగించే సంతోషిమాత అమ్మవారికి విశేష అభిషేకాలు పూజలు నిర్వహించుకొని అనంతరం చదువుల గురువు అయినటువంటి హయగ్రీవ స్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించుకోవడం పూజలు మూలమంత్ర హవనాలు నిర్వహించుకుని శ్రావణ మాసంలో వచ్చే శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని కలియుగ ప్రత్యక్ష దైవం అయినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష అభిషేకాలు పూజలు నిర్వహించారు. సత్యనారాయణ వ్రతం ఆచరించడం జరిగింది అనంతరం ఆయా దేవతామూర్తుల మూలమంత్ర హవనాలు అలంకరణలు హారతి తీర్థ ప్రసాద వితరణ భక్తులందరికీ అన్నపూర్ణ భవన్లో అన్నదానాన్ని నిర్వహించారు పురాణంలో గణపతికి సంతోషిమాత అమ్మవారు రాఖీ కట్టినట్టుగా తెలుస్తుంది దేవాలయ అర్చక బృందం చే ఈ అభిషేక పూజ హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి దుర్గం సుధీర్ శ్రీనివాసరావు కార్యకర్త గంటా సీనమ్మ తదితరులు పాల్గొని అన్నదానం నిర్వహించారు.





# కులమతాలకతీతంగా రాఖీ పండుగ

### జంగా రాఘవరెడ్డికి రాఖీ కట్టిన.

### రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రాహత్ పర్వీన్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



శనివారం రాఖీ పండుగ సందర్భంగా స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డికి రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వారి నివాసంలో రాహత్ పర్వీన్ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి 11 డివిజన్ కాంటెస్టెడ్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి జంగా రాఘవ రెడ్డి కి రాఖీ కట్టి అన్న చెల్లెల బంధుత్వానికి ప్రతిరూపం రక్షాబంధన్ అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అన్నా చెల్లెల అనుబంధం అని ఈ సందర్భంగా రాహత్ పర్వీన్ తెలిపారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ అన్న చెల్లెల బంధం నిదర్శనానికి మారుపేరు రాఖీ పండుగని తన నివాసానికి రాఖీ కట్టడానికి వచ్చిన ఆడపడుచులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వరంగల్ ఎల్బీనగర్ పద్మశాలి సేవాసంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో

### - గాయత్రి జంజీరాల ధారణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శనివారం శ్రావణ పూర్ణ సందర్భంగా ఉదయం ఎల్బీనగర్ పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో గాయత్రి జంజీరాల ధారణ మరియు రక్షాబంధన కార్యక్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. పద్మ బ్రాహ్మణులు పెద్దూరి శ్రీనివాస్ గణపతి, గాయత్రి పూజ నిర్వహించి గాయత్రి మంత్రంతో జంజీరాలు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు గోరంట్ల రాజు, ప్రధాన కార్యదర్శి గోషికొండ సుధాకర్, సంస్కృతిక కార్యదర్శి ఆకెన వెంకటేశ్వర్లు, కోశాధికారి స్వర్గం దశరథం, ట్రస్టు సభ్యులు గాదే ప్రభాకర్, మార్గం ఎల్లయ్య, కందికట్ల సదానంద, బింగి మహేష్, బైరి సారంగపాణి, కోమాకుల నాగరాజు, పద్మశాలి కుల బాంధవులు రవి, మల్లేశం, మార్గం శ్రీనివాస్, వెంకటయ్య, రాజేశ్వర్, కిరణ్ పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

## పవిత్రతకు, దైవత్వానికి సంకేతం యజ్ఞోపవీతం.

## లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో 'జంధ్యాల పౌర్ణమి' పండుగను ఘనంగా నిర్వహించారు. పోచమైదాన్ సెంటర్ సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కుల దైవం భక్త మార్కండేయుని ఆరాధన గావించి, కులదైవం ఆశీస్సులతో కొత్త జంధ్యాలకు అభిషేకం చేసి, కుంకుమ పసుపుతో ప్రత్యేక పూజలు చేశారు. కుల బాంధవులకు జంధ్యాన్ని (య్ఙపవీతాన్ని) అష్టోత్తరాలతో పూజారి ధారణ చేయించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూ ఏడాదికి వచ్చే ద్వాదశ పూర్ణిమల్లోనూ శ్రావణ పూర్ణిమకు చాలా విశిష్టత వుందని అన్నారు. సాధారణంగా జంధ్యాన్ని ధరించే వారందరూ శ్రావణ పూర్ణిమనాడు పాత జంధ్యాన్ని వదిలి కొత్త జంధ్యాన్ని ధరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, గౌరవాధ్యక్షులు కుసుమ సతీష్, సెక్రటరీ గోరంట్ల రాజు, బేతి అశోక్. వంగరి సూర్యనారాయణ . చిప్ప వెంకటేశ్వర్లు. కొణతం సంగీత్. దాసరి సుధాకర్. కూచన క్రాంతి కుమార్. భాషాని శ్రీనివాస్. సూచన రమేష్. దేవులపల్లి రాజకుమార్. మార్గం ఎల్లయ్య. డిఎస్ మూర్తి. మంత్రి కమలాకర్. తుమ్మ రమేష్. జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లి లింగమూర్తి, డివిజన్ నాయకులు కుల బాంధవులు పాల్గొన్నారు.



# ఆత్మీయ అనుబంధాల వేడుక రక్షాబంధన్

## - పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీళ్లు వార్త

శనివారం రాఖీ పండుగను పురస్కరించుకుని హనుమకొండ భవాని నగర్ యందు మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన చిన్నారులు, కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రతినిధులు ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి కి రాఖీకట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.సోదరుడు – సోదరి అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగా అన్నారు."రాఖీ పండుగ సోదరాభిమానాలకు, సాంస్కృతిక విలువలకు ప్రతీక. ఇలాంటి పండుగలు మన మధ్య ప్రేమ, ఐక్యతను పెంచుతాయి అని" అన్నారు. సోదరులు తమ సోదరీమణులను రక్షించుకోవడం, సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు



# గ్రామీణ వాతావరణంలో అభివృద్ధికి నోచుకోని శాయంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

## పోచమ్మతల్లి ఆశీస్సులతో రానున్న రోజుల్లో మోడల్ డివిజన్ గా అభివృద్ధి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రామీణ వాతావరణ నేపథ్యం కలిగిన 31 వ డివిజన్ ని గతపాలకులు నిర్లక్ష్యం చేశారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం రోజున శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య,నగర కమిషనర్ చౌహాత్ బాజ్ పాయ్ గారితో కలిసి రూ.90.50 లక్షలతో రైల్వే ట్రాక్ నుంచి పోచమ్మ ఆలయం వరకు అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఎమ్మెల్యే నాయిని ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో స్థానిక నాయకులు సమన్వయం నియోజకవర్గంలో గతంలో కంటే మెరుగైన అభివృద్ధి ఫలితాలను అందిస్తుందని తెలిపారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి మళ్లీ ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు.శాయంపేట పోచమ్మ ఉత్సవాలకు ప్రత్యేక విశిష్టత ఉందని,ఉత్సవాల సమయంలో భక్తులకు అసౌకర్యాలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.పనులు నిర్ణీత సమయంలో ఉత్సవాల ముందుగానే అందించాలని ఆదేశించారు.ఈ కార్పొరేటర్ మామిండ్ల రాజు,డివిజన్ అధ్యక్షులు సురేందర్ నాయకులు సత్తు రమేష్,కృష్ణ,రవీందర్,రమేష్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మానసిక వికలాంగ పిల్లలతో రాఖీ పండుగ జరుపుకున్న

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హన్మకొండ లోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక వికలాంగ పిల్లలతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు రాఖీ పౌర్ణమి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా హన్మకొండ కనకదుర్గ కాలనీ లోని ఎమ్మెల్యే గారి నివాసం లో చిన్నారులతో రాఖీ కట్టించుకున్నారు. చిన్నారులకు స్విట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ అనురాగాలకు ప్రతీక అయిన రాఖీ పండుగను చిన్నారులతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.



# శ్రీ సీతారామాలయంలో చాత్తాద శ్రీవైష్ణవ ఆధ్వర్యంలో.శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శనివారం స్థానిక నల్లబెల్లి గ్రామం మండలంలోని శ్రీ సీతారామాలయములో చాతాధ శ్రీవైష్ణవ సంగం నర్సంపేట శాఖ అధ్యక్ష కార్యదర్శి రూపావతి రమ్య వారి ఆధ్వర్యంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారు జన్మించిన రోజు శ్రావణమాసం, శ్రావణ పౌర్ణమి, రాఖీ పండుగ శనివారం, శ్రవణా నక్షత్రం, చాలా అద్భుతమైన పర్వదినం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి శ్రీ లక్ష్మీ విష్ణు సహస్ర నామ పారాయణము సంగ బాధ్యులు గ్రామస్థుల మధ్య ఘనంగా జరిగింది, ఇట్టి కార్యక్రమం ఈరోజున ప్రతి ఒక్కరు స్వామివారికి ఎంతో ఇష్టమైనటువంటి తులసిమాలను సమర్పించడం జరిగింది, తులసీదళాన్ని భక్తితో స్వామికి సమర్పించి ఓం నమో వెంకటేశాయ ఓం నమో నారాయణాయ నమః అని తిరుమల వెంకటేశ్వర స్వామి వారి దివ్య మంగళ రూపాన్ని తలుచుకుని పై నామాలను స్మరణ చేసుకోవాలని ముఖ్యంగా యువత తమ యొక్క హీరోల పుట్టినరోజున ఎంతో ఘనంగా ఖర్చు పెడుతూ కార్యక్రమాలు చేస్తూ ఉంటారు అటువంటిది రక్షకుడైన అఖిలాండకోటి బ్రహ్మాండాన్ని అంతటినీ మనల్ని సంరక్షించే మన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం రోజున అందరూ భక్తిశ్రద్ధలతో దర్శించి తరించాలని సంగం అధ్యక్షురాలు రూపావతి చెప్పారు, కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంప్రదాయ కార్యదర్శి కొండా.కృష్ణా మూర్తి, శాఖ మహిళా కార్యదర్శి తిరుణహరి.రమ్య, కొండా.కరుణ సత్యనరాయన, గోనెల పద్మ, నరహరి, శ్రీనివాస లక్ష్మి నారాయణ జానకి దేవి, ఐశ్వర్య చిరంజీవి, శ్రీనివాస్ గ్రామస్థులు పాల్గొన్నారు, ఆనంతరం తీర్ధ ప్రసాధ వితరణతొ కార్యక్రమం సుసంపన్నం ఐనది.



# ఆత్మీయ అనురాగాలకు ప్రతీక రక్షాబంధన్

## అందమైన అనుబంధం.. అంతులేని అనురాగం అన్నా చెల్లెల్ల బంధం.

## రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని అక్క రాజేశ్వరి.

## సోదరులు కృష్ణమూర్తి, నాగరాజు లకు రాఖీ కట్టి ఆశీర్వదించారు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అక్క రాజేశ్వరి సోదరులు కృష్ణమూర్తి, నాగరాజు లకు రాఖీ కట్టి దీవెనలు అందించారు. ఈ సందర్భంగా తనకు రాఖీ కట్టిన అక్క రాజేశ్వరి గారి ఆశీర్వాదం తీసుకొని రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు, కృష్ణమూర్తి



# అఖిలభారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గుండు ప్రభాకర్కు రాఖీ కట్టిన. మంత్రి ధనుసరి సీతక్క.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాఖీపౌర్ణమి పర్వదినం సందర్భంగా శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీనాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖామంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క అఖిలభారత పద్మశాలి సంఘం వైస్ ప్రెసిడెంట్, సుప్రభ హెూటల్ సి ఎం డి గుండు ప్రభాకర్ కి రాఖీ ని కట్టి ప్రభాకర్ సుధారాణి దంపతులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసినారు.



# కుల మాత బేధాలు లేకుండా సోదరాభావంతో ఉండటమే రాఖీ బంధన్

తాండూరు, ఆగస్టు 9

కుల మాత బేధాలు లేకుండా సోదరాభావంతో ఉండటమే రక్షా బంధన్ అని టి ఆర్ ఏస్ నాయకులు ఇర్షద్ అన్నారు. శనివారం రాఖీ పండుగ సందర్భంగా ఎన్ టి ఆర్ కాలనీ మహిళలు ఆయన ఇంటికి వెళ్లి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# టీచర్ పోస్టు ఆదివాసీలకు కేటాయింపు పై నిర్దిష్టమైన హామీ ఇవ్వని సీ ఎం

## ప్రకటనల పేరుతో కాలయాపన

## ఆదివాసి నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం

## నూరు శాతం రిజర్వేషన్ ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసే వరకు ఉద్యమం

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

మెగా డీఎస్సీ లో ఏజెన్సీ గిరిజనులకు నూరు శాతం రిజర్వేషన్, టీచర్ పోస్టు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స, ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ జిల్లా చైర్మన్ కుడుముల కాంతారావు, జిల్లా కన్వీనర్ సాగిన ధర్మాన్నపడాల్ ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్. సత్యనారాయణ తో కూడిన ప్రతినిధి బృందం లగేసి పల్లి లో హెలిఫేడ్ వద్ద వినతిపత్రం సమర్పించడం అయినది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ జీవో నెంబర్ 3 స్థానంలో, మరో ప్రత్యామ్నాయ ఉత్త్వర్వాలు ఇస్తామని, సుప్రీంకోర్టు తీర్పునీ దృష్టిలో పెట్టుకొని నిపుణులతో కమిటీ వేశామని, చర్చిస్తున్నామని, ఇప్పటికే గిరిజన సంఘాలు, మేధావుల నుంచి అభిప్రాయాలను సేకరించమని అతి త్వరలో 100శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కానీ 2005 మెగా డీఎస్సీ లో నూరు శాతం రిజర్వేషన్, టీచర్ పోస్టు కేటాయింపు పై నిర్దిష్టమైన హామీ ఇవ్వకుండా పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.ఈ సందర్భంగా పి.అప్పలనర్స విలేకరులతో మాట్లాడుతూ ప్రకటనల పేరుతో కాలయాపన చేయడం వల్ల ఏజెన్సీ నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని, ఇప్పటికి పాడేరు ఏజెన్సీ లో సుమారు 20వేల మంది టీచర్స్ పోస్టులకు అర్హతలు సాధించారాని, కానీ రిజర్వేషన్ కల్పించక పోవడం దారుణం అన్నారు. ప్రభుత్వం 100శాతం రిజర్వేషన్ కల్పించే ఉత్తర్వాలు జారీ చేసే వరకు కూడా ఉద్యమం సాగిస్తామని ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేస్తుంది. భవిష్యత్తు కార్యాచరణ పై రాష్ట్ర జిల్లా కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేసి ప్రకటిస్తామని అన్నారు. వీటితోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వారికి సమర్పించిన వివిధ సమస్యలపై వినతి పత్రం గూర్చి వివరించారు. వాటీ వివరాలు... ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో గ్రామసభకు తెలియకుండా గ్రామాల్లో సరిహద్దురాలు వేయడాన్ని మరియు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దు చేయాలాని, ఆదివాసీ మాతృభాషా విద్యా వాలంటరీ లకు, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం చెల్లించాలని, గురుకులం సెక్యూరిటీ గార్డ్స్ అందరికీ గురుకులం సొసైటీ నేరుగా నియమించాలని, కనీస వేతనాలు చెల్లించాలని, ఏకలవ్య విద్యాసంస్థల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ కి వేతనాలు పెంచాలని, సీ ఆర్ టీ లుగా ప్రమోట్ చేయాలని గౌరవం ముఖ్యమంత్రి గారికి వినతిపత్రం ద్వారా సమర్పించడం అయినది. పై సమస్యలపై ముఖ్యమంత్రి గారు పరిశీలిస్తామని, సమస్య పరిస్కారిస్తనని అన్నారు.



# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశానుసారం వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వేములవాడ పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగం మురళి వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇన్నారం సాగర్ వేములవాడ అర్బన్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్ కోనరావుపేట మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్ సోషల్ మీడియా ఇంచార్జ్ అజయ్ వినయ్ సాగర్ భాస్కర్ సునీల్ ఇర్ఫాన్ నవీన్ అశోక్ వంశీ శేఖర్ హరీష్ నాగరాజ్ సల్మాన్ నవీన్ నక్క యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు



# రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

## నియోజకవర్గ సోదరి సోదరిమణిలకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని వారి స్వగృహంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెల్లలు లీల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాహిత బ్రహ్మ కుమారి ఈశ్వరియా విశ్వవిద్యాలయ రాజా యోగ శిక్షణ కేంద్ర సభ్యులు వేములవాడ సెస్ డైరెక్టర్ నామాల ఉమా కాంగ్రెస్ అధ్యక్షురాలు లహరి తదితరులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రాఖీ కట్టి స్వీట్ పెట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ప్రభుత్వ విప్ మట్లాడుతూ అక్క తమ్ముడు అన్నా చెల్లెళ్ళ మధ్య అపారమైన ప్రేమను సూచించే ఈ రాఖీ పండుగ సౌభ్రాతృత్వం వెల్లివిరిసేల ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు ఈ రాఖీ పండగ ప్రతి మహిళా జీవితంలో ఆనందం నింపాలని ఆ దేవుడిని ప్రార్థిస్తు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.







# ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన చెల్లెలితో మైలారం రాము రక్ష బందన్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిది**

రాఖీ పౌర్ణమి అంటే అక్కలు తమ్ముళ్ళకు చెల్లెళ్ళు అన్నలకు రాఖీలు కట్టడం మామూలుగా చూస్తుంటాం కానీ దీనికి భిన్నంగా శనివారం వేములవాడ పట్టణంలో జరిగిన రాఖీ పండగలో అపూర్వ సంఘటన చోటు చేసుకుంది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా వేములవాడ పట్టణంలోని మహిళకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది ప్రస్తుతం ఇంటి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి అయితే తనకు ఇందిరమ్మ ఇళ్లు రావడం చాలా సంతోషంగా ఉందని ఎన్నో ఏళ్ల తన స్వంత ఇంటి కల నెరవేరబోతుందని హర్షం వ్యక్తం చేసింది రాఖీ పండుగ సందర్భంగా ఎంతో ప్రేమతో అభిమానాన్ని చాటుకుంది ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో ఇళ్ళు మంజూరుకు కృషి చేశారు ఈ అక్క తమ్ముళ్ళ అనుబంధం చూసిన ప్రతి ఒక్కరూ ఇదే నిజమైన రాఖీ పండగ అంటూ ఇద్దరిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



# మదనన్న రాఖీ కానుకతో 150 చీరల పంపిణీ

## సబ్దల్పూర్ గ్రామంలో యువ నాయకుడు జిలకర సత్యనారాయణ సేవా కార్యక్రమం

## స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రజాసేవా భావానికి ప్రతిబింబం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని సబ్దల్పూర్ గ్రామంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదర%-%సోదరీమణుల అనుబంధం సంతోషభరితంగా ప్రతిధ్వనించిన సబ్దల్పూర్ గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ స్థానిక యువ నాయకుడు జిలకర సత్యనారాయణ హృదయపూర్వకంగా మదనన్న రాఖీ కానుకపేరుతో 150 చీరలను గ్రామంలోని అక్క%-%చెల్లెమ్మలకు అందజేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా గ్రామంలో పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ జెడ్పీటిసి సామెల్ హాజరై, వీరి చేతుల మీదుగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**"సేవే సత్యనారాయణకు ఆయుధం"ు మండల నాయకులు ప్రశంస**

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ ు "జిలకర సత్యనారాయణ గతంలోనూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల మనసులు గెలుచుకున్నారు. మదనన్న స్ఫూర్తితో గ్రామ ప్రజల పట్ల ఇలాగే సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు" అని పేర్కొన్నారు.

**రాఖీతో మమకారం, చీరలతో సంతోషం**

కార్యక్రమంలో పాల్గొన్న అక్క%-%చెల్లెమ్మలు అక్కడి అతిథులందరికీ రాఖీ కట్టి, తీపి తినిపిస్తూ సోదర భావాన్ని పంచుకున్నారు. అనంతరం గ్రామంలోని అక్క%-%చెల్లెమ్మలందరికీ చీరల పంపిణీ జరగగా, మహిళలు ఆనందంతో మురిసిపోయారు. జిలకర సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదనన్న మార్గదర్శకత్వంలో, ప్రజల కోసం, ముఖ్యంగా అక్క%-%చెల్లెమ్మల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ జెడ్పీటిసి సామెల్, గ్రామ మాజీ సర్పంచ్ నాయికోటి లక్ష్మి, రవీందర్, గ్రామ పెద్దలు నారాయణ, అంజయ్య, బయ్యను ఇసాక్, చింతల బాలయ్య, జక్కుల పర్వయ, బత్తుల దుర్గయ్య, యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# రాఖీ పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్

## - కుడుమల సత్యనారాయణ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని సద్దాల్పూర్ గ్రామంలో యువ నాయకుడు జిలకర సత్యనారాయణ ఆధ్వర్యంలో సబ్దల్పూర్ గ్రామంలో మదన్ అన్న రాఖీ కానుకగా చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుమల సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక 20 ఏళ్లకు పూర్వం పండుగ వస్తే అందరూ కలిసి జరుపుకునే వారు ఇప్పుడు ఎవరి ఇంటికి వారే పరిమితం అవుతున్నారు అని పాత పండుగ రోజులు గుర్తుకొస్తున్నాయని ప్రతి పండుగను గ్రామ ప్రజలు అందరూ కలిసి జరుపుకోవాలని ఈ కార్యక్రమం చేపట్టినందుకు జిలకర సత్యనారాయణకు అభినందనలు తెలియజేశారు.






# సిరిసిల్ల మార్కండేయ స్వామి శోభయాత్రలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

## - సిరిసిల్ల లో నూలు పౌర్ణమి సందర్భంగా పద్మశాలి కులబంధువులతో శోభ యాత్ర

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల పట్టణంలోని మార్కండేయ దేవస్థానంలో నిర్వహించిన మార్కండేయ శోభాయాత్ర ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు అనంతరం ర్యాలీలో ప్రభుత్వ విప్ పాల్గొని దేవాలయం నుండి నేతన్న విగ్రహం వరకు శోభాయాత్రలో పాల్గొన్నారు నేతన్న విగ్రహంనికి నేతన్న నేసిన వస్త్రం తో పాటు పూలమాల వేశారు ఇందులో జిల్లా లైబ్రరీ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ప్రకాష్ మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు మాజీ మున్సిపల్ చైర్మన్ కళావతి చక్రపాణి పద్మశాలి బంధువులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





# పాడేరులో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన గిడ్డి ఈశ్వరి

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పాడేరులో ఘన స్వాగతం లభించింది. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఉదయం 10.30గం.లకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం లగిసిపల్లిలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ కు ముఖ్యమంత్రి చేరుకున్నారు. హెలీప్యాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రికి పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తోపాటు రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖామాత్యులు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ తదితరులు పుష్పగుచ్ఛాలిచ్చి ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.



# పాడేరులో బౌద్ధ సంప్రదాయంలో పవిత్ర బంధం

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

గంధపు పరిమళాలు వెదజల్లుతూ, బంగారు దీపాల వెలుగులు పరచుతూ, బుద్ధుని శాంతి సందేశం నిండిన మంత్రోచ్చారణల మధ్య పాడేరు పట్టణం చరిత్రలో నిలిచిపోయే రోజు ఇది. అరకు మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఏఐ బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు, అంబేద్కర్ సిద్ధాంతాలకు కట్టుబడి జీవితాన్ని గడిపిన ప్రజానాయకుడు లకే రాజారావు తన వారసుడైన లకే చైతన్యను, జాలాడ సోమేశ్వరిని బౌద్ధ సంప్రదాయంలో మంగళ బంధంతో ఏకతాటిపైకి తీసుకొచ్చారు.వేదమంత్రాల జాడ లేకుండా, మతాల మధ్య గోడలు లేకుండా, కులబేధాలు కరిగిపోయే వాతావరణంలో 'పంచశీల' ఘోషలతో వివాహం ఆరంభమైంది. బుద్ధుని విగ్రహం ఎదుట పూల అర్పణ, అహింస, సత్యం, అపహరణకు దూరంగా ఉండడం, మద్యానికి దూరంగా జీవనం, నియమశీల జీవనం ి ఈ ఐదు ప్రమాణాలు వధూవరుల పెదవులపై ప్రతిధ్వనించాయి.ప్రేమ, ఆధ్యాత్మికత, సమానత్వం ి ఈ మూడు విలువలు మేళవిన ఈ బంధం చూసిన ప్రతి ఒక్కరికీ హృదయంలో వెలుగులు నింపింది. విశాఖపట్నం బౌద్ధ సంఘ అధ్యక్షుడు బి. గౌతమ్ బాబు, అల్లూరి జిల్లా బౌద్ధ సంఘ అధ్యక్షుడు ఎస్. కోటేశ్వరరావు దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. "బౌద్ధ మార్గం శాంతి సౌభ్రాతృత్వానికి మార్గదర్శి. మానవ సమాజం కుల-మత విభజనల గోడలపై కంచె కట్టకుండా కలిసిమెలిసి జీవించే దారి ఇది" అని వారు బోధించారు.వివాహానంతరం సాంప్రదాయ బౌద్ధ వంటకాల వాసనలు ఆహ్వాన పత్రంలా పరిసరాలను ముంచెత్తాయి. అన్నం, పప్పు, కూరగాయల రుచుల పసందుతో, మాంసాహారం-మద్యపానం లేకుండా సాదాసీదా కానీ ఆరోగ్యకరమైన ఆహారం అతిథులను ముగ్ధులను చేసింది.ఈ వివాహం చూసి పలువురు బౌద్ధ సంప్రదాయాల వైపు ఆకర్షితులయ్యారు. మనుధర్మశాస్త్రం వంటి అసమానత్వాన్ని పెంచే వ్యవస్థలకు విరుద్ధంగా, ప్రతి మనిషిని సమానంగా చూడాలన్న బౌద్ధ సిద్ధాంతం, మానవత్వానికి చేసిన పిలుపు ి పాడేరు ఈ వేడుకలో సజీవ సాక్ష్యంగా నిలిచింది.



# నిరుత్సాహ పరిచిన ముఖ్యమంత్రి పర్యటన

## నిర్దిష్టమైన హామీ ఇవ్వకుండా దాటివేత

## గిరిజన అభ్యర్థులకు తీవ్రమని అన్యాయం

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా పాడేరు పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసులకు నిరశపరిచారు. ఆదివాసి సమాజం కొండంత ఆశతో ఎదురుచూస్తున్న 100% ఉద్యోగ రిజర్వేషన్ టీచర్ పోస్టుపై రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఉత్తర్వాలు ఇవ్వకుండా, ప్రకటన వల్ల గిరిజన అభ్యర్థులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో సుమారు 20,000 మంది టీచర్ పోస్టులకు అర్హులు ఉన్నారు. మెగా డీఎస్సీలో టీచర్ పోస్టులు కోల్పోయే అవకాశాలు ఎక్కువ కనిపిస్తుంది ప్రభుత్వం తక్షణమే ప్రజలను నిర్ణయాలు తీసుకోవాలి. ఆదివాసి దినోత్సవం రోజు ఆదివాసులు కానుకగా న్యాయం చేస్తారని, ఆదివాసుల కోర్కెల నెరవేర్చకుండా నిరాశపరిచారాని సీ. పి. ఎం పార్టీ జిల్లా కమిటీ అభిప్రాయం వ్యక్తం చేస్తుంది.

# పోకిరీల బెండు తీస్తున్న షీటీమ్స్

న్యూఢిల్లీ, ఆగస్టు9నీలగిరి వార్త

ఆడాళ్ల జోలికి వస్తే తోలు తీస్తామంటున్నారు హైదరాబాద్ షీ టీమ్స్. నిత్యం పబ్లిక్ ప్లేసుల్లో మారు వేషాల్లో గస్తీ కాస్తూ ఆకతాయిలను అదుపులోకి తీసుకుంటున్నారు. తాజాగా మహిళలను పబ్లిక్ ప్రదేశాల్లో వేధించిన 33 మందిని సైబరాబాద్ షీ టీమ్స్ అరెస్ట్ చేశాయి. ఆగస్టు 3 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్‌లో ఈ అరెస్టులు జరిగాయి. వివిధ సోర్సుల ద్వారా మహిళల నుంచి వచ్చిన 25 ఫిర్యాదులకు షీ టీమ్స్ తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాయి. అంతే కాకుండా, కాపురంలో విబేధాలతో సతమతం అవుతున్న 21 జంటలకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లలో కూర్చోబెట్టి మాట్లాడి, సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేశారు. జూలై నెలలో మాత్రమే షీ టీమ్స్ 49మందిని అరెస్ట్ చేశారు. 48 పెట్టి కేసులు నమోదు చేసి, అందరికీ కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళా బాధితుల నుంచి 30 ఫిర్యాదులు అందుకుని.. వాటిపై తక్షణ చర్యలు చేపట్టారు. మహిళలు, బాలికల భద్రత కోసం 64 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబరాబాద్ ఉమెన చిల్డ్రన్ సేఫ్టీ వింగ్‌లో 5 కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఏర్పాటు చేశారు. సైబరాబాద్ షీ టీమ్స్ 24 గంటలూ అప్రమత్తంగా ఉంటూ.. మహిళల భద్రత కోసం కట్టుబడి ఉన్నాయని అధికారులు వివరించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా మహిళలు నిరభ్యంతరంగా షీ టీమ్స్‌ను సంప్రదించాలని.. కోరితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ప్రమాదానికి గురైన రక్షణ విమానం

ముంబై, ఆగస్టు9నీలగిరి వార్త

మహారాష్ట్రలో ప్రమాదం చోటు చేసుకుంది. పూణె జిల్లాలోని బారామతి విమానాశ్రయం సమీపంలో శనివారం ఉదయం ఓ శిక్షణ విమానం ప్రమాదానికి గురైంది. అయితే, అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో శిక్షణ విమానం గాల్లో ఉండగా అందులోని టైర్లలో ఒకటి దెబ్బతిన్నట్లు పైలట్ గుర్తించారు. దీంతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే ల్యాండింగ్ తర్వాత ముందు చక్రం ఊడిపోయింది. దీంతో విమానం ట్యాక్సీవే నుంచి అదుపుతప్పి ఎయిర్‌పోర్ట్ అవతలివైపుకు దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదని చెప్పారు. ఈ ప్రమాదం నుంచి పైలట్ సురక్షితంగా బయటపడ్డట్లు వివరించారు.

# దారెల సర్పంచ్ కు రాఖీ కడుతున్న జనసేన నాయకురాలు దివ్య

మంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

రాఖీ పౌర్ణమి శుభ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు దారేలా, సర్పంచ్ ని హెూం శాంతి ప్రతినిధులు అలాగే జనసేన నాయకురాలు దివ్య రాఖీ కట్టి మహిళలకు అన్నగా ఉండాలని మీకు మేమెప్పుడూ తోడుగా ఉంటామని రాఖీ కట్టి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ మహిళలకు అండగా ఉండవలసిన బాధ్యత ప్రతి అన్న మీద ఉందని మహిళలకు గౌరవిస్తూ మహిళలు ఉన్నత స్థానానికి వెళ్లేందుకు ప్రతి ఒక్కరి సహకారం ఉండాలని మహిళల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉండాలని ఈ సందర్భంగా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు



# జగన్మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిటి వెంకటేశ్వరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి మానవత్వం మరిచి, తన కాన్వాయ్ ఢీకొని వృద్ధ దళితుడు సింగయ్యను ప్రాణాలు కోల్పోయేలా చేసి, ఆ విషాద ఘటనను దాచిపెట్టేందుకు చేసిన కుప్పిగంతులు, వైసీపీ పార్టీ ఆడిన బొంకు రాజకీయాన్ని రాష్ట్ర ప్రజలందరూ కళ్లారా చూశారని తిరుపతిలో మళ్లీ బయటపడింది. భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు అనిల్ రెడ్డి, దినేష్ రెడ్డి మరో వ్యక్తి ముగ్గురు కలిసి ఒక దళిత యువకుడిని రూమ్లో బంధించి క్రూరంగా దాడి చేశారని,స్పృహ కోల్పోయే అమానుషంగా దాడి చేయడమే గాక అతన్ని కొడుతున్నప్పుడు వీడియోలు చిత్రీకరించి, బాధిత తండ్రికి పంపి పైశాచిక ఆనందం పొందారు.అయినా సిగ్గు లేకుండా "మేము క్షమాపణ చెప్పాం, మీకేం సమస్య?" అని మాట్లాడటం, వైసీపీ నాయకత్వంలోని నిర్లజ్జపై అహంకారాన్ని బయటపెడుతోంది,తప్పు చేస్తే కొట్టడానికి, తప్పు తాగి కొట్టడానికి తేడా ప్రజలకు తెలుసువైసీపీ ఈ బొంకు రాజకీయాలు మానుకుంటే మంచిదివైసీపీ ఒక దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైంది. అధికారంలో ఉన్నప్పుడు దళితులపై హింస, దౌర్జన్యం, అక్రమ కేసులు నడిపారు. ఇప్పుడు అధికారంలో లేనప్పటికీ అదే తీరు, అదే హింస కొనసాగిస్తున్నారు.

దళిత హక్కులు, భద్రత, గౌరవం పట్ల వైసీపీ పార్టీకి గౌరవం లేదని, ప్రజాస్వామ్యం పేరుతో క్రూర రాజకీయాలు చేస్తున్నారని ప్రజలందరికీ అర్థమైంది. దళిత సమాజం మీద ఇలాంటి దాడులను ఎవ్వరూ సహించరు.జగన్మోహన్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి. నిజంగా దళితులపై జగన్ రెడ్డి చిత్తశుద్ధి ఉంటే దళితులపై దాడులు చేసిన ఆ పార్టీ నేతలను, రౌడీలను వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలి.నేరస్తులు ఎవరైనా కావచ్చు, రాజకీయ నాయకులైనా, వారి అనుచరులైనా శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సంరక్షణకు కూటమి ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకుంటుందని. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.

# 1,50,159 కోట్లకు పెరిగిన భారత రక్షణరంగ ఉత్పత్తులు

న్యూఢిల్లీ, ఆగస్టు9నీలగిరి వార్త

భారతదేశ వార్షిక రక్షణ ఉత్పత్తి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ.1,50,590 కోట్లకు పెరిగింది. ఇది 2023-24లో ఉన్న రూ.1.27 లక్షల కోట్లతో పోలిస్తే 18 శాతం వృద్ధిని సూచిస్తుంది. అంతేకాదు, ఈ పెరుగుదల 2019-20 ఆర్థిక సంవత్సరం నుండి చూస్తే, ఏకంగా 90 శాతం వృద్ధిని ప్రతిబింబిస్తుంది. అప్పట్లో దీని విలువ రూ.79,071 కోట్లుగా ఉంది. ఈ మైలురాయిని సాధించడంలో రక్షణ ఉత్పత్తి శాఖ, ఇంకా డీపీఎస్‌యులు, ప్రభుత్వ రంగ తయారీదారులు, ఇంకా ప్రైవేట్ పరిశ్రమలతో సహా అందరి సమిష్టి కృషిని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. ఇది భారతదేశ రక్షణ పారిశ్రామికరంగ పెరుగుదలకు స్పష్టమైన సూచికగా మంత్రి అభివర్ణించారు. ఢిల్లీలో ఈ మేరకు రక్షణ మంత్రి వివరాలు వెల్లడించారు. మోదీ సర్కారు తీసుకొచ్చిన ఆత్మనిర్భర్ భారత్ కింద రక్షణ తయారీలో స్వయం సమృద్ధిని ఈ పెరుగుదల నొక్కి చెబుతోందని కేంద్ర మంత్రి అన్నారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, భారతదేశ అవసరాలను తీర్చడమే కాకుండా ఎగుమతుల సామర్థ్యాన్ని బలోపేతం చేసే రక్షణ పారిశ్రామిక సముదాయాన్ని సృష్టించడంపై చూపిన ప్రాధాన్యత ఈ సానుకూల ఫలితాలను అందించిందని మంత్రి తెలిపారు. డీపీఎస్‌యులు, ఇతర ఆయుధాలు మొత్తం ఉత్పత్తిలో దాదాపు 77 శాతం వాటాను కలిగి ఉండగా, ప్రైవేట్ రంగం 23 శాతం వాటాను కలిగి ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 21 శాతం నుండి 2024-25 ఆర్థిక సంవత్సరంలో 23 శాతానికి పెరిగిన ప్రైవేట్ రంగం వాటా, దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థలో తన పాత్రను వెల్లడిచేస్తుంది. గత దశాబ్దంలో విధాన సంస్కరణలు, వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడం, స్వదేశీ తయారీపై వ్యూహాత్మక ముందుచూపు కారణంగా రక్షణ పరిశ్రమలోని ప్రభుత్వ, ప్రైవేట్ విభాగాలు రెండూ స్థిరమైన వృద్ధిని ప్రదర్శించాయి.

# చెట్టుకు రాఖీ కట్టిన కేంద్ర మంత్రి

భోపాల్, ఆగస్టు9నీలగిరి వార్త

దేశవ్యాప్తంగా శనివారం రాఖీ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఓ చెట్టుకు రాఖీ కట్టారు మంత్రి శివరాజ్. వృక్షాలు ఆక్సిజన్ అందిస్తాయని, పక్షులు..ఇతర జీవాలు కూడా చెట్లను జీవాధారంగా భావిస్తాయని ఆయన అన్నారు. చెట్టుకు రెండు రాఖీలు కట్టిన ఆయన.. హారతి కూడా ఇచ్చారు. ఆ తర్వాత కొందరు మహిళలు, అమ్మాయిలు.. మంత్రి శివరాజ్‌కు రాఖీ కట్టారు. ఆ ఆడపడుచులను ఆయన ఆశీర్వదించారు.

# శిథిలావస్థలో జిపిఎస్ పాఠశాల భవనం

డుంబ్రిగుడ:-నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని అరకు, నేరేడు వలసలో గతంలో నిర్మించిన పాఠశాల భవనం పూర్తిగా శిథిలవస్థలో చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. భవనం గోడలు ,రేకులు పూర్తిగా పాడైపోవడంతో ఎప్పుడు ఏ సమయంలో కూలిపోతయనే పరిస్థితులో ఉంది. ఆ పాఠశాలలో సుమారు 30 మంది నిత్యం ఆ పాఠశాలలో విద్యార్థులు వెళ్లి చదువుకుంటున్నారు. గతంలో నిర్మించిన పాఠశాల పూర్తిగా శిథిలవస్థలో ఉండటంతో అదరపుగా వేరే పాఠశాల భవనం నిర్మించారు. అయితే ఆ పాఠశాల భవనం ఉన్నప్పటికీ గతంలో నిర్మించిన పాఠశాలలో తరగతి గదులలో విద్యార్థులక%శ్రీ% అందరికి ఒకే చోట విద్య బోధన చేయడంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనీ,పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆ గ్రామస్తులు అంటున్నారు .తక్షణమే శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని మరమ్మత్తు చేసి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



# వృద్ధురాలిని నమ్మించి చెవి దుద్దులు అపహరించిన మోసగాడు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు ఉదయం 9.00 గంటల సమయంలో కొవ్వూరు మండలంవాడపల్లి గ్రామంని కి చెందిన ఊనగట్ల పుట్టాలమ్మ , గోపాలపురం మండలం చిట్యాల గ్రామం నుండి వాడపల్లి కి వెళుతుండగా ఆమెను కొవ్వూరు వైపు వస్తున్న గుర్తుతెలియని సుమారు 40 సంవత్సరాల వయసు గల అతను బండిపై ఎక్కించుకుని కొవ్వూరు గోదావరి గట్టు ప్రక్కన ఉన్న కొవ్వూరు అమ్మ తల్లి గుడి వద్దకు తీసుకుని వచ్చి అక్కడ ఆమెను దింపి నువ్వు ఇక్కడే ఉండమ్మా బంగారు షాప్ కు వెళ్లొస్తాను అని ఆమెతో చెప్పి కాసేపటికి తిరిగి వచ్చి మా అమ్మగారికి చెవి దుద్దులు కొంటున్నాను ఒకసారి నీ చెవి దిద్దులు ఇవ్వు సైజు చూస్తాను అని అడగటంతో అతని మాటలు నమ్మిన పుట్టాలమ్మ తన రెండు చెవి దుద్దులు తీసి ఇచ్చినది. ఆ చెవి దిద్దులు తీసుకొని అతను పరారయ్యాడు వారిద్దరు మాటలు సందర్భంలో అతనిది చంద్రవరము అని చెప్పినట్లుగా వృద్ధురాలు పుట్టాలమ్మ తెలియజేసింది 102 కాల్ రావడంతో టౌన్ పోలీస్ విషయం తెలుసుకుని ఆమెను విచారించి మోసగాడిపే కేసు నమోదు చేశారు.

# ప్రాణం తీసిన రక్షా బంధన్!!!

## సోదర ప్రేమ చూపేందుకు వెళుతూ

## ప్రాణాలు కోల్పోయిన అభాగ్యుడు

## చెల్లి వద్దకు రాఖీ కట్టించుకోవడానికి

## వెళుతుండగా ప్రమాదం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

సోదర ప్రేమ చూపేందుకు వెళుతూ ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఈ ప్రాంతం లో తీవ్రవిషాదాన్ని నింపింది.సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.తాళ్లపూడి మండలం పెద్దవం గ్రామానికి చెందిన గుండేపల్లి వీర వెంకట మణిశంకరము దేవరపల్లి మండలం యాదవోలులో ఉన్న తన చెల్లి వద్దకు రాఖీ కట్టించు కోవడానికిశనివారంవెళుతుండగా గోపాలపురం మండలం వెంకటయ్య పాలెం వద్ద బైకు బైక్ కు ఢీకొని గుండేపల్లి వీర వెంకట మణి శంకర్ (30)మృతి చెందారు గోపాలపురం మండలం వెంకటాయపాలెం వద్దకు వచ్చేసరికి బైక్ యాక్సిడెంట్ రూపంలో మృత్యువు కబలించింది.కుటుంబానికి పెద్దదిక్కుగా తన తండ్రి డయాలసిస్ పేషెంట్ కావడంతో కుటుంబ పోషణను భుజాన వేసుకొని కంటికి రెప్పలా చూసుకునే కొడుకు ఒక్కసారిగా దూరం అవడంతో కంటికి రెప్పలా చూసుకునే కొడుకు లేడని తెలసి ఒక్కసారిగా కుప్ప కూలిపోయిన తండ్రి గుండేపల్లి శ్రీనివాస్( 47)గుండె ఆగి మరణించారు ఈ సంఘటనతో పెద్దేవం గ్రామంలో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది.గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గోపాలపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేస్తున్నారు.



# సినిమా



## చాన్సుల కోసం అందాల ఆరబోత

ఉప్పెన సినిమాతో మెగాస్టార్ మనసు దోచిన ఈ బ్యూటీ.. చిరు ఆన్ స్టేజ్ చెప్పినట్టు.. ఇండస్ట్రీలో ఎక్కడికో వెళ్లిపోతుందని అందరూ అనుకున్నారు. కానీ చివరికి ఎక్కడికీ పోకుండా సినిమా అవకాశాలే లేకుండా.. మిగిలిపోయారు. వరుస ఫ్లాప్‌లతో సతమతమవుతూ.. మేకర్స్ వైపు అవకాశం కోసం ఆశగా చూసే వరకు పరిస్థితి తెచ్చుకున్నారు. అయితే ఇలాంటి ఈ సిట్యువేషన్‌లో.. కృతి షెట్టి ఓ ఫోటో షూట్‌తో కాస్త బోల్డ్ గా కనిపించారు. తాను హద్దులు దాటేందుకు రెడీ అన్నట్టుగా మేకర్స్ కు హింట్ ఇచ్చారు. ఆ ఫోటోలతో నెట్టింట కూడా తెగ వైరల్ అవుతున్నారు. కానీ అవే ఫోటోలతో మేకర్స్ మైండ్‌లో రిజిస్టర్ అయ్యారా? లేదా అనేది ఇక్కడ పాయింట్. పాన్ ఇండియా సినిమాలు.. మార్కెట్ అంచనాలు.. ప్రేక్షకుల నాడీని పట్టుకోడాలు.. ఓ సినిమా తెరకెక్కించేందుకు.. ఆ సినిమాలో ఆర్టిస్టులను క్యాస్ట్ చేసేందుకు... ఇలాంటి అంశాలనుపట్టుకునే మేకర్స్ ఇప్పుడు ఈమె బోల్డ్ ఫోటోలను చూసి ఛాన్స్ ఇస్తారా? లేక టూ లేట్ అంటూ.. లైట్ తీసుకుంటారా? అనేది ఇక్కడ పాయింట్. అయితే మేకర్స్ పాయింట్ ఆఫ్ వ్యూను పక్కక పెడితే.. ఇప్పుడు అందాలు ఆరబోసి ఏం లాభం అనేది నెటిజన్స్ కామెంట్. ప్రస్తుతం సోషల్ మీడియా ఖాతాలలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది ఈ వయ్యారి. ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ప్రస్తుతం కృతికి తెలుగులో ఒక్క సినిమా ఛాన్స్ రావడం లేదు. కానీ తమిళం, మలయాళంలో మాత్రమే ఈ అమ్మడు అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంటుంది. మరోవైపు నెట్టింట గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది.



## మహేష్ అభిమానులకు కృతజ్ఞతలు

సూపర్‌స్టార్ మహేశ్ బాబు బర్త్‌డే సందర్భంగా ఆయన నటిస్తున్న ఎస్ఎస్ఎంబీ29 ప్రాజెక్ట్ నుంచి అప్‌డేట్ రాబోతున్నట్లు అందరూ ఎదురుచూసిన విషయం తెలిసిందే. అభిమానులు ఎదురుచూసినట్లే రాజమౌళి ఈ ప్రాజెక్ట్ నుంచి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ని ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక పోస్టర్‌ని పంచుకున్నాడు. ఈ సందర్భంగా మూవీ లవర్స్‌ని, మహేశ్ బాబు అభిమానులను ఉద్దేశించి ఒక లెటర్‌ను విడుదల చేశాడు. సినీ ప్రియులకు, మహేష్ బాబు అభిమానులకు నమస్కారం. ఎస్ఎస్ఎంబీ29 ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభించి చాలా కాలం అయ్యింది. ఈ సినిమా గురించి తెలుసుకోవాలని మీరు చూపిస్తున్న ఆసక్తికి ధన్యవాదాలు. అయితే ఈ ప్రాజెక్ట్ భారీ స్థాయిలో తెరకెక్కబోతుంది కాబట్టి.. కేవలం కొన్ని ఫోటోలు లేదా ప్రెస్ మీట్లతో దీని గురించి పూర్తి వివరాలు చెప్పడం సాధ్యం కాదు. దీన్ని భారీఎత్తున రూపొందిస్తున్నాం. నవంబర్ 2025లో మహేశ్ లుక్‌ను విడుదల చేస్తాం. గతంలో ఎప్పుడూ చూడనివిధంగా ఈ చిత్రం ఉండబోతుంది. మీ సహనానికి ధన్యవాదాలు అంటూ రాజమౌళి రాసుకోచ్చాడు.



## మాస్ రవితేజ టీజర్ వచ్చేసింది..

మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.




ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. నేడు రాఖీ పండుగా సందర్భంగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను ఆగష్టు 11న ఉదయం 11.08 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

## నిహారిక ఎమోషనల్ పోస్ట్

మెగా డాటర్ నిహారిక కొణిదెలకు ఇది రాఖీ పౌర్ణమి సమ్ థింగ్ స్పెషల్. ఎందుకంటే ఆమెకు ఇది డబుల్ ట్రీట్ ను అందించిన రోజు. పెదనాన్న మెగా స్టార్ చిరంజీవి కొడుకు రామ్ చరణ్‌తోనూ, సొంత అన్న వరుణ్ తేజ్ (తోనూ నిహారిక ఫోటోలను పెడుతూ తన మనసులోని మాటలను ఎమోషనల్ గా పోస్ట్ చేసింది. ఈ రాఖీ పండగ తనకు మరింత ప్రేమను అందిస్తోందని నిహారిక పేర్కొంది. తనకు ఎల్లప్పుడు అన్నయ్య చెర్రీ, వరుణ్ ఇద్దరూ వన్ స్టాప్ సొల్యూషన్స్ అని మనసులో మాట చెప్పింది. ఆ అన్నలిద్దరికీ చెల్లిగా అనిపించుకోవడం గ్రేట్ గా ఉంటుందని నిహారిక పేర్కొంది. ఇక ఈ రక్షాబంధన్ రోజునే నిహారిక మరో గుడ్ న్యూస్ ను గుర్తు చేసుకుంది. సరిగ్గా ఏడాది క్రితం ఆగస్ట్ 9వ తేదీనే నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా జనం ముందుకు వచ్చింది. అందరూ కొత్తవాళ్ళతో ఆమె నిర్మించిన ఈ సినిమా కమర్షియల్ గా సక్సెస్ కావడమే కాకుండా అవార్డుల పంటనూ పండించింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన గద్దర్ అవార్డులలోనూ రెండింటిని ఈ సినిమా గెలుచుకుంది. ఉత్తమ జాతీయ సమైక్యత, మత సామరస్యం, సామాజిక అభ్యున్నతి చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అలానే ఉత్తమ నూతన చిత్ర దర్శకుడిగా యదువంశీ గద్దర్ అవార్డు ను అందుకున్నారు. రివార్డులు, అవార్డులు తన చిత్రానికి దక్కడంతో నిహారిక వెంటనే మరో సినిమాకు శ్రీకారం చుట్టింది.